ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 31, డిసెంబర్ 2023 — 16 పేజీలు




16వ పేజీలో...

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

-రిటైర్డ్ ఉద్యోగుల సదస్సులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఆర్థిక పరిస్థితి ఆందోళ నకరంగా ఉంది

బీటీపీఎస్ తెలంగాణకు పెద్ద భారం

రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## రాబోయే తరాలను

# తాకట్టు

### విద్యుత్ పేరుతో లక్ష కోట్లు అప్పులు



2 లో..

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30

మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని డిస్కమ్‌లు, జెన్కోలు, ట్రాన్స్‌కో పేర్లతో లక్ష కోట్ల రూపాయలు అప్పులు చేసి ఆర్థికంగా రాష్ట్రాన్ని ఆందోళనకర పరిస్థితిలోకి నెట్టిందని తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనపై తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆవేధన వ్యక్తం చేశారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పవర్ ప్లాంట్‌పై స్థానిక జెన్కో అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కర్మాగారంలో జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తి కొన్నసాగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన సమాచారం తెలుసుకున్నారు.



2 లో..

## అక్రమ రిజిస్ట్రేషన్లపై కలెక్టర్..

# కొరడా

జీవో 59 కింద 415గజాల స్థలం

అడ్డదారిలో రిజిస్ట్రేషన్

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య భర్త పగడాల నాగరాజు రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసిన కలెక్టర్

**ఖమ్మం,డిసెంబర్ 30, ప్రభాతవార్త :** అడ్డదారిలో ప్రభుత్వ భూమిని కాజేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంబంధిత అక్రమ నిర్మాణాలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కొరడా ఝుళిపించారు. గత ప్రభుత్వం కాలంలో అధికార పార్టీకి చెందిన బీఆర్ఎస్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ శ్రీవిద్య భర్త పగడాల నాగరాజు విలువైన 415 గజాల ప్రభుత్వ భూమిని అడ్డదారిలో జీవో 59ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని నిబంధనలు అతిక్రమించి విలువైన భూమిని కబ్జా చేసి సక్రమ మార్గంలో భూమిని తన ఆధీనంలోకి తీసుకున్నట్లు అధికారులను తప్పదోవ గుర్తించటంతో దీనికి సంబంధించిన వివరాలపై అధికారులు విచారణ చేయగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.

# భయపడాల్సిన పనిలేదు

అది స్టెమ్‌వెట్‌రాట్ వ్యాధి మాత్రమే

అన్నివేళలా అందుబాటులో ఉంటాం

పామాయిల్ రైతులకు అధికారుల భరోసా

కాండం కుళ్ళు తెగులుకి ఐసొలేషన్ అవసరమా

ప్రభాతవార్తకు స్పందన



8 లో..




# రాబోయే తరాలను కూడా తాకట్టు..

(మొదటి పేజీ తరువాయి..)

అనతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారికంగా శ్వేతపత్రం ద్వారా విద్యుత్ సంస్థలు అందించిన లెక్కల ప్రకారం తెలంగాణ పవర్ సెక్టార్ పూర్తి ఆందోళనకర పరిస్థితిలో ఉందన్నారు. పదేళ్ల తెలంగాణ నూతన రాష్ట్రంలో పాలకులుగా వ్యవహరించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. జెన్కో, ట్రాన్స్కో, డిస్కమ్‌ల ద్వారా రూ.81,516 కోట్ల అప్పులు తీసుకువచ్చిన గత ప్రభుత్వం పదేళ్లలో ప్రభుత్వం నుండి డిస్కమ్ సంస్థలకు బకాయిలు వడ్డ రూ.28,842 కోట్ల రుణాల ద్వారా మొత్తంగా రూ.1,10,358 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పడ్డ అప్పులు తెలంగాణ ప్రజలపై భారంగా పడ్డాయన్నారు. మీ వస్తేనే కరెంటు ఉంది. మీ ఇస్తేనే కరెంటు వస్తుంది.మేము మాత్రమే 24 గంటల కరెంటు ఇచ్చామంటూ ప్రకటనలు చేసిన బీఆర్ఎస్ పాలకులు విద్యుత్ పేరుతో చేసిన అప్పులు రాబోయే తరాలను కూడా తాకట్టుపెట్టే విధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల పేరుతో రూ.30,406 కోట్లు వెచ్చించిన గత ప్రభుత్వం సింగరేణి సంస్థకు విద్యుత్ కొనుగోళ్ల రూపంలో కట్టాల్సిన బకాయిలు రూ.19,431 కోట్లు కాగా జెన్కో నుంచి కొనుగోలు చేసిన విద్యుత్ 9,743 కోట్లు వెచ్చించడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కేవలం



విద్యుత్ కొనుగోలు రూపంలో రూ.59,580 కోట్లు అప్పులు చూపిస్తుందన్నారు. 2014 నాటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ వ్యయం కేవలం రూ.2,759 కోట్లు కాగా తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పవర్ పర్చేస్ పేరుతో ఇంత మొత్తంలో అప్పులు చేసిందన్నారు. ఇదే కాక కొత్త ప్రాజెక్టులు కడుతున్నామంటూ భద్రాద్రి, యాదాద్రి పేరుతో మరో రూ.50వేల కోట్లు అప్పు చేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బీఆర్ఎస్ పాలనపై మండిపడ్డారు. అందివచ్చిన ప్రతి శాఖని తాకట్టు పెట్టి తెలంగాణ ఆర్థిక రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆందోళనలోకి నెట్టేసిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన తొలిశాసన సభ సమావేశాల్లో సాధ్యమైనంత మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వం తమ రెండు పర్యాయాల పాలనలో అభివృద్ధి పేరుతో చేసిన అప్పుల చిట్టాను శ్వేతపత్రం రూపంలో ప్రజలకు తెలిపే ప్రయత్నం చేసిందన్నారు. ఇన్నివేల కోట్ల రూపాయల అప్పులతో ఆందోళనకరంగా ఉన్న ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి విజ్ఞతతో ప్రణాళికబద్ధంగా ముందుచూపుతో ఆలోచన చేసి ముందడుగు వేస్తున్నామన్నారు. ఒక్క రోజు కూడా వృథా చేయకుండా అన్ని శాఖలను సమీక్షిస్తూ తమ పాలన రాజధానికే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో ప్రాజెక్టు ప్రాంతాలకు వెళ్లి సమాచారం సేకరించడం ద్వారా లోపాలు సవరించుకుంటూ సుస్థిర పాలన తెలంగాణ ప్రజలకు అందించాలని ముందుకుసాగుతున్నామన్నారు. తాము విడుదల చేసిన అంకెలన్ని గాలి కబుర్లు కాదని, రాజకీయ ఉపన్యాసాలు అంతకన్న కాదని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భద్రాద్రి పవర్ ప్రాజెక్టు ఈ రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్థానికంగా ఉన్న ప్రజలకు కూడా పెను భారంగా పరిణమించిందన్నారు. పర్యావరణహితం కోరి శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిణితి చెందిన మేధావులు ప్రపంచ వ్యాప్తంగా సూపర్‌క్రిటికల్ టెక్నాలజీ ద్వారా మాత్రమే పవర్ ప్రాజెక్టు నిర్మించాలని చేసిన నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో గాలికి వదిలేసిందన్నారు. 2017 నాటికి సబ్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా గతంలో నిర్మించిన థర్మల్ పవర్ ప్రాజెక్టులను మార్పులు చేయాలన్న నిబంధనలు కూడా బీఆర్ఎస్ పాలకులు ఉల్లంఘించడం ద్వారా బీటీపీఎస్ నిర్మాణం ప్రభుత్వంపై పెద్ద భారంగా పరిణమించిందన్నారు. ఈ నిర్మాణం ద్వారా పర్యావరణానికి కూడా పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉపాధి రంగం, ఉద్యోగ రంగంలో పెను మార్పులు వస్తాయని ఆశ పడ్డ యువతకు ఏర్పడ్డ బంగపాటును సరిదిద్దేందుకు తెలంగాణ ఏర్పడటం కోసం కలలు కన్న యువత ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా జనరంజక ప్రజాపాలన అందించబో తున్నామన్నారు.

ఈ పర్యటనలో ఆయన వెంట జెన్కో సీఅండ్ఎండీ సయ్యద్ అలీ మూర్తాజా రిజ్వీ, టీఎస్ఎన్‌పీడీసీఎల్ సీఅండ్ఎండీ కె.వరుణ్‌రెడ్డి, సీఎంఓఎస్టీ కృష్ణభాస్కర్, పినపాక, వైరా శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, రాములు నాయక్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జెన్కో డైరెక్టర్లు లక్ష్మయ్య, సచ్చిదానందం, సీతలు హనుమాన్, బాలరాజు, బిచ్చన్న, రత్నాకర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం,డిసెంబర్ 30, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండల పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భద్రాద్రి కొత్తగూడెం, మణుగూరు పవర్ ప్లాంట్ నుంచి హెలికాప్టర్‌లో ఎర్రుపాలెం మండలం పెద్ద గోపవరం గ్రామానికి చెరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మధిర నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు శనివారం పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పెద్ద గోపవరంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద క్రేన్ ద్వారా భారీ గజమాల వేసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మధిర నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు సత్కరించారు. జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి ఆలయ చైర్మన్ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ ఈవో కొత్తూరు జగన్‌మోహన్‌రావులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ధర్శనానికి రాజగోపవరం నుంచి ఆలయంలోకి వెళ్ళిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు



ప్రధాన ద్వారం వద్ద ఆలయ అర్చకులు ఉప్పల విజయదేవశర్మ, ఉప్పల మురళీమోహన్‌శర్మ, రాజీవ్‌శర్మలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ వెంకటేశ్వరస్వామి గర్భాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పద్మావతి అలివేలు మంగమ్మలను దర్శనం చేసుకున్నారు. ఆలయంలో మహ మండపంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకువేద పండితులు రామదాసు విజయకృష్ణ, వెంపటి అభిలాస్ శర్మలు వేద



ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేసిన అర్చకులు, లడ్డు ప్రసాదం చిత్రపటాన్ని దేవస్థానం అధికారులు అందజేశారు. మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం జమలాపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని హెలిక్యాప్టర్లలో పెద్ద గోపవరం హెలిప్యాడ్ నుండి హైదరాబాద్‌కు వెళ్ళారు. డిప్యూటీ సీఎం వెంట ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి ఐఏఎస్, ఓఎస్‌డి కృష్ణభాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, వేజెళ్ల సాయి, గుడేటి బాబురావు, రాజీవ్‌గాంధీ, శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్ జాన్‌భాషా తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ రిజిస్ట్రేషన్‌లపై కలెక్టర్ కొరడా...

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తక్షణమే స్పందించి ఎన్ఎస్‌పి కాలనీలోని రామాలయం సమీపంలో వెలుగు చేసిన ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టిన అనంతరం చర్యలు చేపట్టారు. జేసీబీ సాయంతో అక్రమాన్ని నిర్మాణాలను కూల్చి వేశారు. ఖమ్మం నగరం బైపాస్ రోడ్డు రామాలయం వద్ద షెడ్ స్ట్రక్చర్‌లో 2గదులు, హాల్ నిర్మాణం తమకు సంబంధం లేని ఆస్తిని వేరొక ఆస్తికి సంబంధించిన ఆధారాలతో విచారణ అధికారిని తప్పుదోవ పట్టించి ప్రభుత్వ ఉత్తర్వు నెం. 59క్రింద అక్రమంగా 415గజాల విలువైన ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ధర చెల్లించి రిజిస్ట్రేషన్ ద్వారా క్రమబద్ధీకరణ చేయించుకున్న కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య భర్త పగడాల నాగరాజు రిజిస్ట్రేషన్‌ను రద్దుపరచి అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి విలువైన ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకొని రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..

### ఆటోను ఢీ కొట్టిన కారు..

### ఆటో డ్రైవర్ కు సీరియస్..

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

చుంచుపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలోగల బైపాస్ మార్గంలో ఘోర రోడ్డు ప్రమాదం శనివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన బంధువులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. అక్క కూతురు వివాహము సందర్భముగా రామవరం లో



బంధువుల ఇళ్లల్లో ts 04 ua 7396 నెంబర్ గల సొంత ఆటోలో భార్యతో కలిసి పెళ్లి పత్రికలు పంచి వస్తు తిరిగి స్వగ్రామమైన కోయగూడెం వెళ్తున్న క్రమంలో విద్యానగర్ కాలనీ బైపాస్ మార్గం గుండా వస్తున్న క్రమంలో పాన్ మహల్ నుంచి బైపాస్ మార్గంలో రామవరం వెళ్ళుచున్న ap 20 ty 2339 నెంబరు గల కారు అనుకోకుండా ముందు భాగంలో కుడివైపున ఉన్న టైర్ పేలిపోయి.. ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో నడుపుతున్న అశోక్ కు ఆటో ముందు భాగంలో ఉన్న అద్దం పగిలి గొంతుపై బలంగా లోపలకి గుచ్చుకుంది.

భార్య శారదకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ అశోక్ ను స్థానికులు హుటాహుటిన విద్యానగర్ లోని న్యూ లైఫ్ హాస్పిటల్ కు తరలించారు. అశోక్ సుపరిశీలించిన ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శంకర్ నాయక్ వైద్య చికిత్స అందిస్తున్నారు. చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంతో ప్రజలకు ప్రయోజనం



**కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

ప్రతి పేద కుటుంబానికి ఆరు గ్యారంటీ పథకాలతో లబ్ధి చేకూరుతుందని తహశీల్దార్ చల్లూరి సుధాకర్, ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవికుమార్, ఏవో బి.తారాదేవి, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు అన్నారు. కామేపలి ్లమండలం మద్దులపల్లిలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో గ్రామస్తుల నుండి గ్యారంటీ పథకాలతో లబ్ధిపొందేందుకు దరఖాస్తులను స్వీకరించారు. అనంతరంవారు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంతో



ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయితీ కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేశారు. గ్రామంలో మహిళలు భారీగా హాజరై ధరఖాస్తులను అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు జిరాక్స్ అందజేస్తే సరిపోతుందని, అన్ని జిరాక్స్ లు అవసరం లేదని అన్నారు. ప్రతి ఒక్కరు అవగాహనతో ధరఖాస్తులు అందజేయాలని కోరారు. జనవరి 6వరకు స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ప్రతి గ్రామ పంచాయితీలలో ప్రతి రోజు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆధైర్య పడకుండా ధరఖాస్తులను అందజేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామపెద్దలు రెడబోతు గోపిరెడ్డి, గట్టికొప్పుల నారాయణరెడ్డి, ఇమ్మడి రామనాథం, ఎంపిటిసి గుగులోత్ గబ్రునాయక్, ఉపసర్పంచ్ అంబటి శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, జాలె శ్రీనుయాదవ్, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, చరణ్, సురేష్, ఏఈవో



బి.జగదీష్, తదితరులు పాల్గొన్నారు. తొలుత బర్లగూడెం, జగన్నాధతండాలో కూడాప్రజా పాలన గ్రామసభలను నిర్వహించారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**కోదాడ రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియెట్ దశ కీలకమైందని, ఆ దశలో విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాల ఛైర్మన్ వద్దే రాజేష్ చౌదరి అన్నారు. శనివారం స్థానిక ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం వెళ్లేందుకు ఇంటర్మీడియెట్ కోర్సు కీలకమని, ఈ దశలో విద్యార్థులు చేసే కృషి, ఉన్నత స్థానాలకు ఎదగాలని పట్టుదల వారిని జీవితంలో ఏ స్థానంలో స్థిరపడాలో నిర్ణయిస్తుందన్నారు. కోదాడ ప్రాంతంలో విద్యార్థులకు నగరాలలోని కార్పోరేట్ మాదిరిగా సౌకర్యాలు కల్పించేందుకు కళాశాలను స్థాపించినట్లు ఆయన తెలిపారు. తమ ప్రయత్నానికి విద్యార్థులు సహకరించి మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో




కాలేజి డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పలువురు లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అందజేసేందుకే ప్రజాపాలన

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 30:**

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేసేందుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో లక్ష్మిలు అన్నారు. శనివారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం, కొట్టాల, మదారిగూడెం గ్రామాలతో పాటు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 6,7,8,9వ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ అనుముల మండలంలోని అర్హులైన లబ్దిదారులకు ప్రజాపాలన ద్వారా అరు గ్యారెంటీ పథకాలను అందించేందుకు గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ వారిగా ప్రజలనుంచి ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ధరఖాస్తు పత్రాలను అన్నికేంద్రాల్లో అందుబాటులో ఉంచామన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జనవరి 6వతేదీ వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, కౌన్సిలర్లు గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, తక్కెళ్లపల్లి ఎల్లమ్మ, పిల్లి చంద్రకళ అంజనేయులు, ప్రసాద్‌నాయక్, మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రశీద్, సర్పంచ్‌లు చింతకాయల పద్మవెంకటేశ్వర్లు, సైదులు, శేఖర్, నాయకులు కుకడాల అంజనేయులు, పాండునాయక్, నెర్మటి వెంకట్‌రెడ్డి, మజార్ మొయినుద్దీన్, నామని సుధాకర్, మజ్జిగపు అశోక్‌రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, పాంపాటి శ్రీను, రఘు, కాసర్ల గిరి, హరిబాబు, నర్సింహా, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పంచమ వార్షికోత్సవం

**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల శ్రీ కనకదుర్గ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పంచమ సంవత్సర వార్షికోత్సవం శనివారం రెండవ రోజు ఘనంగా నిర్వ హించారు. ఉదయం దేవాలయంలో అవాహిత, దేవత పూజలు మూల విగ్రహ హోమాలు, సంపూర్ణ శతరుద్ర హవనం, మహబలి, మహాపూర్ణాహుతి కార్యక్రమాలను వేద వైదికల సమూహం శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాహికులు డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ వైదిక నిర్వాహకులు తోటపల్లి ఆనందశర్మలతో నిర్వహించారు. కాలనీవాసులుకు అన్నదానం మేడిశెట్టి భాస్కర్‌రావు భాగ్యశ్రీల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటి అధ్యక్షులు కార్యదర్శులు వర్కాల బాల్‌రెడ్డి, కున్‌రెడ్డి రామ్‌రెడ్డి, కోశాధికారి మారం జగదీశ్వర్‌రెడ్డి, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు తేలకుంట్ల సంజీవ రెడ్డి, టి.రామ్‌రెడ్డి, సమన్వయ కర్త మారెడ్డి వెంకట్ రెడ్డి, ఆలయ సలహాదారుడు మాలే



వెంకట్‌రెడ్డి, సభ్యులు కె.జ్యోతి నన్నూరి విమల, లక్ష్మి, గోన కమలాకర్‌రావు, పాల్వాయి హరిప్రసాద్, అశోక్‌రెడ్డి, రఘునాథరెడ్డి, రామలింగయ్య తదితరులుపాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### వాహనం అదుపు తప్పి యువకునికి గాయాలు


**బోనకల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన వేల్పుల శ్రీను ద్విచక్ర వాహనంపై పెద్దబీరవల్లి నుంచి బోనకల్ వైపు వస్తుండగా పెద్దబీరవల్లి కాలువ వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి పక్కనున్న పిల్ల కాలువలో పడ్డాడు. 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా ఈఎంటి కోట భానుసహన్, పైలైట్ మిడిదొడ్డి చక్రవర్తి బాధితునికి ప్రథమ చికిత్స అందించి వైద్య సేవలు నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

### తాపీ కూలిని ఢీ కొట్టిన కారు

**కల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



కల్లూరు మెయిన్ సెంటర్, అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఉదయం తాపీ కూలి కావేటి కృష్ణయ్యను మూలగడల సత్యనారాయణ డ్రైవింగ్ చేస్తున్న కారు ఢీకొట్టడం వలన కృష్ణయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు కృష్ణయ్యను ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

### గొల్లపూడి వృద్ధాశ్రమానికి ఫ్యాన్‌లు వితరణ



**వైరా, డిసెంబర్30, ప్రభాతవార్త:**

ధాతలు సహకరించి అవసరాలకు అనుగుణంగా వృద్ధాశ్రమాల్లో వసతులు కల్పించినట్లయితే వృద్ధాశ్రమాల్లో ఉండేటువంటి వృద్ధులు ఆరోగ్యంగా ఆనందంగా తమ జీవితపు చివరి ఘడియలు సంతోషంగా గడుపుతారని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన వృద్ధాశ్రమం నందు నూతనంగా నిర్మించిన షెడ్డు నందు కావాల్సిన వసతులు కల్పించడంలో భాగంగా ఏలూరి సాంబశివరావు, శాంతా ధాతృత్వంతో ఫ్యాన్‌లు అందిసూనత ఆయన మాట్లాడారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల సురేష్, ఆశ్రమ నిర్వాహకులు విజయలక్ష్మి, నర్సింహారావు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు: ఎస్సై

**కొణిజర్ల, డిసెంబర్30, ప్రభాతవార్త:**

నేటి రాత్రి నుండి 2024కు గ్రాడ్ వెల్‌కమ్ చెప్పడానికి ఇప్పటికే సిద్ధమైన సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారుల న్యూఇయర్ వేడుకల కు ఆంక్షలు విధించారని మండల ఎస్సై శంకర్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు నేటి రాత్రి ఒంటి ఒంట వరకు మాత్రమే జరుపుకోవాలని, ముఖ్యంగా యువత మద్యం సేఇంచరాదని, మోటార్ బైక్‌లపై పెద్ద శబ్దం వచ్చేటట్లు ప్రమాదకరంగా డ్రైవింగ్ చేయరాదని, వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయించరాదని, ఒకవేళ నిబంధనలు అతిక్రమించిన వైన్ షాపుల యజమానులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను ఖచ్చితంగా అమలు చేస్తామని, ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపే వారు మైనర్లకి వాహనాలు ఇచ్చి నడిపితే పోలీస్ వారికి పట్టుబడితే అటువంటి వారి తల్లిదండ్రులకు చర్యలు తీప్పవని హెచ్చరించి యువతపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని నూతన సంవత్సర వేడుకలకు పోలీస్ వారు పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ పోలీస్ వారి నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, లేనియెడల చట్టప్రకారం కఠినచర్యలు తప్పవని తెలిపి మండల ప్రజలకు అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




# ఏకలవ్య పాఠశాల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలంలోని సీతారాంపురం గ్రామం వద్ద నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణాన్ని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏకలవ్య భవన నిర్మాణ పనులను పరిశీలించి పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వచ్చే విద్యాసంవత్సరం నాటికి పాఠశాల ప్రారంభించే విధంగా పనులను పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని, నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆయన ఆదేశించారు. అనంతరం సీతారాంపురంలోని యుపిఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు విద్యలో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పథకం తీరు తెన్నులపై ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణ మూర్తి, దమ్మెర్ల శ్రీనివాసరావు, మోతుక్కూరి శ్రీకాంత్, కొత్త మల్లేష్ పాల్గొన్నారు.



## గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలో శనివారం జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో శనివారం 3306 దరఖాస్తులు స్వీకరించినట్లు దుమ్ముగూడెం ఎంపీడీఓ జి.ముత్యాలరావు తెలిపారు. ఇప్పటివరకు 18 గ్రామపంచాయతీలలో ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించమని, ఈ గ్రామ సభల కోసం దుమ్ముగూడెం మండలంలో ఆరు గ్రూప్ టీం లీడర్లుగా ఏర్పడి, ప్రజల వద్ద నుండే దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రజాపాలన గ్రామసభల్లో టీం లీడర్లు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీఓ జి.ముత్యాలరావు, ఏవో నవీన్ కుమార్, ఏఈలు రామ్, రాజ్‌సుహాస్, ఎంఈఓ సున్నం సమ్మయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సోమన్న

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తాను పుట్టిన గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలకు ధనవంతు సహాయం అందించాలని ఉద్దేశంతో నిరుపేదలకు స్వెటర్లు, దుప్పట్లు నిత్యావసర సరుకులు సోమన్న శనివారం పంపిణీ చేశారు. గ్రామంలోని తన స్నేహితులు ద్వారా గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలను గుర్తించి వారికి తన వంతు సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఆ యువకుడిని పలువురు అభినందిస్తున్నారు.

## ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో రక్త దానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఐటీసీ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, సారపాక వారి ఆధ్వర్యంలో రోటరీ వారు స్థానిక ఐటీసీలో బుధవారం రక్త దాన శిబిరం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటానికి రక్త దానానికి మించిన గొప్ప దానం మరొకటి లేదని, ఈ సేవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, ఐటీసీ డాక్టర్స్ డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అమృత పాల్గొన్నారు. ఈ మంచి కార్యక్రమానికి 100 మంది దాతలు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమమునకు యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, శ్యామ్ కిరణ్, భాస్కరరావు, కునిసెట్టి రాంబాబు, చెంగల్‌రావు విచ్చేసారు. ఈ కార్యక్రమం ప్రస్తుత రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ దాస్, సెక్రెటరీ కేవీఎస్ గోవిందరావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటేరియన్స్ సుమంత ప్రఫుల్, సౌరవ్ ముఖర్జీ, చాంద్ బాషా, రమేష్, నరేష్, తిరుపతిరావు, ప్రతాప్, ఖాదర్, వీవీఎన్ ప్రసాద్, మురళీ కృష్ణ, మల్లాది వీర్రాజు, రంజిత్, రమేష్, సుధాకర్ రెడ్డి, రోటరాక్ట్ ప్రెసిడెంట్ నీలి మురళి, సెక్రెటరీ గాయత్రి, కృష్ణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గానికి ముత్యాల సత్యనారాయణ రాజీనామా

### -మాతృసంస్థ న్యూడెమోక్రసీలో ముత్యాల సత్యనారాయణతో పాటు 40 కుటుంబాల చేరికలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండలం సారపాకలో సిపి(ఎంఎల్) న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గానికి రాజీనామా చేసి మాతృ సంస్థలోని కొనసాగుతామని ఆ పార్టీ నాయకులు ముత్యాల సత్యనారాయణతో పాటు 40 కుటుంబాలు శనివారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, పాల్వంచ, బూర్గంపహాడ్ సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు, డివిజన్ నాయకులు వైఎస్ రెడ్డి సమక్షంలో చేరారు. అనంతరం ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమాల అవసరాల రిత్యా ప్రజా సమస్యల పరిష్కారం కోసం న్యూడెమోక్రసీ మాతృ సంస్థ సరైన మార్గం అని ఎంచుకొని ఇందులో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి, లక్ష్మణ్, భీముడు, అలివేలు, శ్రావణి, పద్మ, శాంత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలను సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు శనివారం మూడవ రోజు దుమ్ముగూడెం మండలంలో జరిగాయి. గ్రామసభలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సందర్శించారు. మండల పరిధిలోని తూరుబాక, కే.దంతెనం, గ్రామపంచాయతీలలో జరుగుతున్న గ్రామసభలను ఆయన పరిశీలించారు. ప్రజలు ఇస్తున్న దరఖాస్తుల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్క లబ్ధిదారుడి నుండి దరఖాస్తులను పూర్తి స్థాయిలో స్వీకరించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజలు కూడా సంయమనం పాటించి గ్రామసభలకు వచ్చే అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రావు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొత్తి కోయ కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం ఇరవెండి, మోతె గ్రామపంచాయతీల పరిధిలోని ఇరవెండి గుంపు, మూతె చింతకుంట గ్రామాల్లో ఉన్నటువంటి 50 గొత్తి కోయ కుటుంబాలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఏకం ఆర్థిక సాయంతో చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా చలి రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కాకా అశోక్‌ల ద్వారా ఈ ప్రాంతంలోని గొత్తి కోయ కుటుంబాల అవసరాలను తెలుసుకొని జనజీవనానికి దూరంగా అడవి మధ్యలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నటువంటి గొత్తి కోయ కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, వీరి అవసరాల దృశ్య ఇంకా ఏదైనా అవకాశం ఉంటే సాయం చేస్తామని తెలియజేశారు. గొత్తి కోయ ప్రజలు ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లరావుని మా పిల్లల చదువుకోసం కూడా పుస్తకాలు, బ్యాగులు మొదలగునవి సమాయం చేయాలని కోరగా వెంకటేశ్వర్లరావు చేతన ఫౌండేషన్ ప్రెసిడెంట్, ఫౌండర్ అయినటువంటి వెనిగళ్ల రవి దృష్టికి తీసుకెళ్లి మీకు కావాల్సిన సహాయం తప్పకుండా చేసే విధంగా ప్రయత్నిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కాకా అశోక్, రామచంద్రపురం గ్రామస్తుడు ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాస రెడ్డి, ఉదయ్, లోకేష్, రామచంద్రపురం గ్రామ యూత్ పాల్గొన్నారు.

## పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎడమండి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

పలువురు మంత్రులను హైదరాబాదులో సెక్రటేరియట్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడమ కంటి రోసి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛంతో పాటు శ్రీ సీతారాముల ప్రతిమను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన కలిసిన వారిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాంతకంగా ఆర్ఓబిపై ప్రయాణం

## అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులకు ఇబ్బందులు

### డిప్యూటీ సిఎం భట్టి దృష్టి సారించాలి

*బోనకల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

బోనకల్ ఆర్ఓబిపై ప్రయాణం చేయాలంటే ప్రయాణీకులకు ప్రాణాంతకంగా మారుతుంది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల బోనకల్ ఆర్ఓబిపై ప్రయాణం చేయడానికి వాహనదారులు భయపడుతున్నారు. అడుగడుగునా బ్రిడ్జిపై ప్రమాదకరంగా గుంతలు, ఆ గుంతలలో ఇనుప సువ్వలు లేచి ఉండడంతో



వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది. రాత్రి వేళల్లో బ్రిడ్జిపై విద్యుత్ వెలుగులు లేకపోవడంతో



నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బ్రిడ్జికి ఇరువైపులా మెట్లు లేకపోవడంతో పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆర్ఓబిపై అధికారుల వాహనాలు తిరుగుతున్నా వారికి ఇది కనిపించకపోవడం శోచనీయం. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా ఆర్అండ్బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారు తప్ప బ్రిడ్జిపై గుంతలు పూడ్చే చర్యలు తీసుకోవడం లేదు.

డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టి సారించాలి

డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క బోనకల్ ఆర్ఓ బ్రిడ్జిపై ఉన్న సమస్యలు పరిష్కరించి ప్రమాదాలకు కారణం కాకుండా వాహనాదారులు ప్రశాంతంగా ప్రయాణించేలా



చూడాలని కోరుతున్నారు. అదేవిధంగా నిర్లక్ష్య ధోరణితో ఉన్న అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోండి

*చింతకాని, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీల పథకాలకు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య శనివారం పేర్కొన్నారు. చిన్నమండవ సీతంపేట, కొదుమూరు వందనం గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలలో ఆయన మాట్లాడుతూ.... ప్రజలు ఎవ్వరు ఆవేదన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఇంటికి అధికారులే ఖచ్చితంగా ధరఖాస్తు పంపిస్తారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ధరఖాస్తు చేసుకోవాలనీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఏ రమేష్‌బాబు, ఎంపీడీవో తేలూరి శ్రీనివాసరావు, ఏవో పల్లెల నాగయ్య, ఎంపీ ఓ రవీంద్రప్రసాద్, రెవిన్యూ ఆర్ఐలు జి సత్యవతి,



పి ఉష, ఏఈవోలు రజిత, హరికృష్ణ, శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శులు సిహెచ్ మహేష్, చారి, వినోద్‌కుమార్, పురుషోత్తం, గ్రామ సర్పంచులు కోరుపల్లి సునీత, నారపోగు కొండల్ కనబోయిన సుజాత, సీతంపేట ఎంపీటీసీ నారపోగు యాకోబు, ఆవుల నాగేశ్వరరావు, కోరిపల్ల శ్రీను, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, అధికారులు,



ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, కొత్తపల్లి బసవయ్య, మేడ వెంకట్రావు, వేగల్లం పాండురంగచారి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ

*వైరా,డిసెంబర్30,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలో గల 5వ వార్డు నందు ప్రజా పరిపాలన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. దరఖాస్తులకు ప్రజల క్యూ కట్టారు. అధికారులు ముందుకు ఏర్పాట్లను వేర్వేరుగా పురుషులకు మహిళలకు ఏర్పాటు చేశారు. దరఖాస్తుదారులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగానే టెంట్లు వేసి మంచినీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొని ప్రజా పరిపాలన ప్రారంభించచారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట తీసుకున్న ఆరు గ్యారెంటీలు హామీలకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రశాంతంగా కొనసాగిందని తెలిపారు. ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి 6 వరకు దరఖాస్తు స్వీకరించారని తెలిపారు. ఐదో వార్డులో దరఖాస్తుదారులకు ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారం అందించడం పూర్తి చేసే విధానం తెలపడంతో ప్రజలు తమ వివరాలను నింపి అవసరమైన పత్రాలు జిరాక్స్‌ను మున్సిపాల్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేశారు. దరఖాస్తు



తీసుకున్న స్థానిక అధికారులు రసీదులను దరఖాస్తుదారులకు అందజేసి రికార్డు పుస్తకంలో సంతకం తీసుకుంటున్నారని సునీత తెలిపారు. కార్యాలయంలో 100% మంది దరఖాస్తు ఫారాలు తీసుకున్న కుటుంబాలను ఏమైనా కారణాలతో హాజరు కాకపోతే ఆరో తేదిలోపు సంబంధిత మున్సిపాల్ కార్యాలయంలో ఇవ్వవచ్చునని సునీత తెలిపారు. ఎక్కువ మంది గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా చేయూత, ఇందిరమ్మ ఇళ్ళ కోసం, మహిళల కోసం దరఖాస్తు చేశారని ఆమె తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆమె తెలిపారు. మున్సిపాల్ ఆఫీసులో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొని దరఖాస్తులు నింపడం పూర్తి చేసిన దరఖాస్తులను తీసుకోవడం రసీదులు ఇవ్వడం తదితర విధులు నిర్వహించారని తెలిపారు. హెల్త్ క్యాంపు కూడా ఏర్పాటు చేశారని సునీత తెలిపారు. హెల్త్ క్యాంపు కూడా ఏర్పాటు చేశారని సునీత తెలిపారు. ఐదో వార్డు పరిధిలో ఉన్న మున్సిపాల్ కార్యాలయంలో జరిగిన



కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపాల్ కమీషనర్ కరుణాకర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, ఎంఈవో వెంకటేశ్వర్లు, వివిధ హోదాల్లో ఉన్న అధికారులు, మున్సిపాల్ సిబ్బంది, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




# పజా పాలన పరిశీలించిన జడ్పి సిఇఓ



*బోనకల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామ ప్రజాపాలన కార్యక్రమం శనివారం మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో జడ్పి సీఇఓ వివి.అప్పారావు పరిశీలించారు. ఈ గ్రామసభకు పురుషులు అధిక



సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రజలు చేసుకుంటున్న దరఖాస్తులు సక్రమంగా ఉన్నాయా, లేదా అనే విషయాన్ని ప్రజలకు అధికారులు తెలియపరిచే విధంగా ఆయన సూచించారు. ప్రజలు పూర్తి చేసిన దరఖాస్తులో ఏమైనా తప్పులు ఉంటే సరి చేసే విధంగా ఈ టీమ్‌లో ఉన్న వివిధ శాఖల అధికారులు ప్రజలకు సహకరించాలని అధికారులను ఆయన కోరారు. అన్ని గ్రామాలలో జనవరి 6 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామసభలో దరఖాస్తులు వేల సంఖ్యలో ప్రజలు ఇస్తున్నారని అన్నారు. ఈ గ్రామసభలో తహసీల్దార్ ఏ.పున్నం చందరన, స్పెషల్ ఆఫీసర్ వెంగమాంబ, ఎస్ఐ సాయికుమార్, ఆర్ఐ లక్ష్మణ్ నాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




*ఎర్రుపాలెం,డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం జమలాపురంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్ మోహన్‌రావు, ఆలయ సూపర్ అటెండెంట్ కె విజయకుమారి, వాకులామాత స్టేడియం నిర్మాణదాత తుళ్ళూరు కోటేశ్వరరావు, క్యాలెండర్ ప్రింటింగ్ దాత వేజెండ్ల సాయికుమార్, అర్చకులు రాజీవ్‌శర్మ, పత్రికా ప్రతినిధులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో శోభయాత్ర

*వైరా,డిసెంబర్30,ప్రభాతవార్త:*

అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా శ్రీరామచంద్రుని అక్షింతలు శోభయాత్ర కార్యక్రమం శనివారం, ఆదివారం ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని ఆలయ ప్రధాన అర్చకులు సతీష్‌కుమార్‌చార్యులు తెలిపారు. రామాంజనేయ భక్తులు సకాలంలో పాల్గొని శ్రీరామచంద్రుని అక్షంతలను తీసుకోవాలని బారాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టకు అందరూ విధిగా పాల్గొనాలని తెలిపారు.




## ప్రజాపాలన సభలలో ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి : కొత్వాల

*పాల్వంచ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం నిర్వహిస్తున్న ప్రజాపాలన సభల వద్ద హాజరయ్యే మహిళలకు, ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు పాత పాల్వంచ, 6వ వార్డు వడ్డుగూడెం, 10వ వార్డు బొల్లోరుగూడెం, 14వ వార్డు వికలాంగుల కాలనీ, నెహ్రూనగర్‌లలో ఏర్పాటు చేసిన సభలలో కొత్వాల పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, డీఈ మురళి, ఏఈ రాజేష్, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఇరిగేషన్ ఏఈలు సరస్వతి, మంగు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకీరెడ్డి, పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, భట్టు మురళి, మధు, వజ్జలరాము పాల్గొన్నారు.

## చేతన ఆధ్వర్యంలో గొత్తికోయ కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

*ములకలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని కొమరంభీంనగర్‌లో గొత్తికోయ కుటుంబాలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఐ వినయ్‌కుమార్ చేతులమీదుగా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి ద్వారా ఈ ప్రాంతంలో గొత్తికోయ కుటుంబాల అవసరాలను గుర్తించి ఎలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న గొత్తికోయ కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. పిల్లల చదవుకోసం పుస్తకాలు, బ్యాగులు, ఇతర సామాగ్రి కావాలని అడగ్గా ఫౌండర్ వెనిగళ్ల రవి దృష్టికి తీసుకువెళ్లి ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజమౌళి, ఉదయ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలలో బహిరంగంగా రోడ్లమీద కేకులు కట్ చేస్తే చర్యలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టే ముందు ఆంక్షలు.. బహిరంగంగా రోడ్లమీదగా కేకులు కట్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాగి రోడ్లమీద నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తాం అని అన్నారు. ఎక్కువ మోతాదులు సౌండ్‌తో డీజే లాంటివి ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుటుంబంతో స్నేహితులతో సరదాగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిబంధనల అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా భవ్య అక్షింతలతో పాదయాత్ర

*చుంచుపల్లి, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



భవ్యఅక్షింతలతో నిర్వహించిన పాదయాత్ర ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా దేవనాథ రామాంజనేయ జీయర్ స్వామి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్‌లు పాల్గొన్నారు. చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ పంచాయతీలో హనుమాన్ టెంపుల్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర కోలాటాలు మహిళలు సంప్రదాయ నృత్యాల నడుమ ప్రధాన కూడళ్ల నుంచి ఓల్డ్ డిపో వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు వందనపు శ్రీధర్, దారా రమేష్, ఎంవీకే శర్మ, రేగడి విజయలక్ష్మి, సుజాత, ఇట్టబోయిన రాజా, పిల్లి రాజేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా సాయికుమార్

*జూలూరుపాడు, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



మండల ఎంఆర్‌పీఎస్ నూతన కమటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలోని కేవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడిగా సాయికుమార్ అధికార ప్రతినిధిగా ఇసనపల్లి కల్యాణ్ మాదిగ , వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల పవన్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెంగన గురునాథ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

## ఘనంగా కూసన పదవీ విరమణ మహోత్సవం

*కొత్తగూడెం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*




సింగరేణి సంస్థలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ శనివారం పదవీ విరమణ పొందిన టీబీజీకేఎస్ కొత్తగూడెం రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రంకు పదవీ విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పీవీకే 5 గని ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. అభిమానులు తన మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు, అధికారులు గడప రాజయ్య, నెమిళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**-కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి**

*దేవరుప్పుల, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

మండలంలోని దేవరుప్పుల గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి, సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఎంపీడీవో ఉమామహేశ్వరి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా కృష్ణమూరినత మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మొట్టమొదటిసారిగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొస్తున్నారని, అర్హులైన అందరూ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలకు కూడా సమాచారం ఇచ్చి వారు కూడా దరఖాస్తు చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని, అర్హులందరికి కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అందేలా చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో మండలనాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 3904కేసుల పరిష్కారం

*జనగామ టౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగామ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 3904కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ప్రారంభించారు. ఈసందర్భంగా లోక్ అదాలత్ నాలుగు బెంచ్‌లను నిర్వహించగా మొదటి బెంచ్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. డి.రవీంద్రశర్మ, మెంబర్‌గా అడ్వకేట్ కె.చంద్రశేఖర్ పాల్గొనగా, రెండవ బెంచ్‌లో సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్, మెంబర్‌గా ఎం.సంధ్యారాణి, మూడవ బెంచ్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, మెంబర్‌గా అడ్వకేట్ బి.స్వప్న పాల్గొనగా నాల్గవ బెంచ్‌లో స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డి.వెంకట్రాం నర్సయ్యలు పాల్గొని లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా శనివారం చాలా కేసులను పరిష్కరించడం జరిగిందని, అందులో ముఖ్యంగా సివిల్, క్రిమినల్, మోటార్ యాక్సిడెంట్, ఎలక్ట్రికల్ కేసులు,బీఎస్ఎన్ఎల్, ట్రాఫిక్, ఫ్యామిలీ, ప్రి లిటిగేషన్ కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. మొత్తం సివిల్ కేసులు 85 పరిష్కరించగా, క్రిమినల్ కేసులో 3640 కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు 179తో కలిసి మొత్తం 3,904కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ కేసులు పరిష్కరించుకున్న కక్షిదారులందరికి, పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలియచేశారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

*దేవరుప్పుల, డిసెంబరు 30 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ప్రతిపక్షంలో కొట్లాడాలని, ప్రజలు బీఆర్ఎస్‌పార్టీపై నమ్మకం కలిగేలా చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికలు, లోకల్ బాడీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేశం, ఏల సోమసుందర్, కోతి ప్రవీణ్, చింత రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ కిట్‌ల పంపిణీ

*రఘునాథపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి గ్రామపంచాయతీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ ఆధ్వర్యంలో క్రీడానైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు క్రికెట్ కిట్‌తోపాటు వాలీబాల్ కిట్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ రాములు, కోఆప్షన్ సభ్యులు లింగారెడ్డి, రాయపరెడ్డి, ఎండి.సుబానాలి, క్రీడాకారులు సింగారం సుజిత్ టీంకు క్రీడాసామాగ్రిని అందచేశారు.

## పలుకుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

*దేవరుప్పుల, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ నాయకులు పద్మ, జనార్ధన్ కుటుంబ సభ్యులు కోనేటి, సంపత్, జన్నెపల్లి ఉత్తరమ్మలు గత కొన్ని రోజుల క్రితం మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బస్వ మల్లేశం, ఏల సోమసుందర్, చింత రవి, బిళ్ల యాదవరెడ్డి, యాదగిరి, గిరి యాదవ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన త్రీటౌన్ సీఐ మురళి

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలోని ప్రజలకు త్రీటౌన్ సీఐ మురళి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, అర్ధరాత్రులు రోడ్లపై యువత వీరంగం సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలోని ప్రజలకు వన్‌టౌన్ సీఐ కరుణాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, అర్ధరాత్రులు రోడ్లపై యువత వీరంగం సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టూటౌన్ సీఐ రమేష్‌కుమార్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలోని ప్రజలకు టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, అర్ధరాత్రులు రోడ్లపై యువత వీరంగం సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## రావికంపాడులో గ్రామసభ

*చంద్రుగొండ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మూడవ రోజు రావికంపాడు గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో సీఐ శ్రీనివాసరావు పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజలు, కానిస్టేబుల్ దాసరి అశోక్ పాల్గొన్నారు.

## పంచాయతీల్లో ముమ్మరంగా గ్రామసభలు

*చుంచుపల్లి, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



మండలంలో పంచాయతీల్లో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలు ముమ్మరంగా జరుగుతున్నాయి. చుంచుపల్లి తండా పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఎంపీపీ బదావత్ శాంతి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచ్, ఎంపీడీవో, తహసీల్దార్, ఈజీఎస్ ఈసీ, టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మరాజు అంతిమయాత్రలో పాల్గొన్న ప్రముఖులు

*కొత్తగూడెం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



బుర్రకథ కళాకారుడు, సీనియర్ రిపోర్టర్ సుగుణారావు తండ్రి గోరింట్ల ధర్మరాజు (77)కి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెంకు చెందిన గోరింట్ల ధర్మరాజు శుక్రవారం మరణించారు. శనివారం జరిగిన ఆయన అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించిన వారిలో జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, ప్రముఖ వ్యాపారవేత్త మొక్కల వెంకటయ్య, టీజీవో నాయకుడు సంగం వెంకటపుల్లయ్య, జినుగు బాలశౌరి, గోనె శ్రీకాంత్, మేరెడ్డి జనార్ధన్‌రెడ్డి, విలేఖరులు వెంకటేశ్వర్‌రావు, కమలారాణి, మొక్కల రాజశేఖర్, మహ్మద్ ముస్తఫా, కేహెచ్ ప్రసాద్, రాయి లక్ష్మీ, బంగీ సాహెబ్, ముత్యాల రాజేష్, బి.లక్ష్మీ, శంకర్, భిక్కులాల్, వెంకటముత్యం, డి.వెంకటేశ్వర్‌రావు, రవిలు ఉన్నారు.

## సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*జూలూరుపాడు, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



మండలంలోని సాయిఎక్స్‌లెంట్ స్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు శనివారం జరిగాయి. ప్రిన్సిపాల్ శారదాదేవి పాల్గొని కేక్ కట్ చేశారు. అందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుస్సేన్, అనీత, మణిదీప్, మోహన్, అరుణ, అశోక్, జమున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

*జూలూరుపాడు, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. ఆటలు ఆడించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు భాస్కర్, సీతారాములు, విజయలక్ష్మి, స్వర్ణ, పద్మావతిలు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు పాఠ్యాపుస్తకాలను పంపిణీ చేసిన ఎంపీపీ

*ఆళ్లపల్లి డిసెంబర్30(ప్రభాతవార్త):*

మండలకేంద్రంలో మర్కోడు గ్రామ పంచాయితీ ఆశ్రమ పాఠశాలను శనివారం ఎంపీపీ మంజుభార్గవి సందర్శి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అందించిన పాఠ్యపుస్తకాలను వారు 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు.అనతరం వారు పాఠశాల రికార్డులను పరిశీలించి విద్యార్థుల చదువుల పట్ల ఉపాధ్యాల పనితీరుపై ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావుని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాన్యమైన విద్యను అందిచాలని విద్యతోపాటు విద్యార్థులకు శీతకాలంలో ఆర్యోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించే విదంగా చూడాలని రుచికరమైన అహారం అందిచాలని వారన్నారు. 10 వతరగతి విద్యార్థులకు పరిక్షలు దగ్గర పడుతున్నాయని చదువుపై శ్రద్ద పెట్టాలని విద్యార్థులకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాలు పాల్గోన్నారు.




## ప్రత్యేక కార్యదర్శిని కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

*కొత్తగూడెం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సోనీ బాలాదేవిని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. స్టాఫ్ నర్సుల్లో నియామక ప్రక్రియను అర్హులైన వారందరికీ ఎంపిక చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ అన్నారు. స్టాఫ్ నర్సుల నియామక ప్రక్రియను నిలుపుదల చేసి ప్రొవిజినల్ జాబితా ప్రకారం 1:4 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ మోహన్ నాయక్, కేశవ నాయక్, రాందాస్ రాథోడ్, గణేస్ నాయక్, పవన్ నాయక్‌లు పాల్గొన్నారు.

## వార్డుల్లో ముమ్మరంగా గ్రామసభలు

*కొత్తగూడెం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు ప్రగతినగర్‌లో ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హైమావతి మాధవరావు, వనమా రాము, పుష్పలత, సాయి, శ్రీను, ఖదీర్, కావ్యలు పాల్గొని పరిశీలించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందుతాయని చెప్పారు.



## శేషగిరినగర్‌లో గ్రామసభ

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*

మండలంలోని శేషగిరినగర్ పంచాయతీలో కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాల అమలుకై నిర్వహించిన గ్రామసభలో అనేక మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం, పింఛన్ల కోసం, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్‌గా పాలొనగని దరఖాస్తులు రసే కార్యక్రమంలో కరీష రత్నకుమారి పాల్గొన్నారు.

# భయపడాల్సిన పనిలేదు



**అది స్టెమ్‌వెట్‌రాట్ వ్యాధి మాత్రమే**

**అన్నివేళలా అందుబాటులో ఉంటాం**

**పామాయిల్ రైతులకు అధికారుల భరోసా**

**కాండం కుళ్ళు తెగులుకి ఐసొలేషన్ అవసరమా**

**ప్రభాతవార్తకు స్పందన**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

స్పియర్‌రాట్ వ్యాధి ముంచుకొస్తున్నదనే అంశాన్ని పత్రికలు ప్రముఖంగా ప్రజల ముందుంచడంతో ఆయిల్‌ఫెడ్ ఉన్నతాధికారులు పరుగులు పెట్టారు. అటు హార్టికల్చర్-ఇటు సమాఖ్య సంయుక్తంగా రాజధాని స్థాయినుంచి కదిలింది. డివిజినల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ నేతృత్వంలోని నిపుణుల బృందం శనివారం అశ్వారావుపేట చుట్టుపక్కల పలు పామాయిల్ తోటలను పరిశీలించింది. అల్లిగూడెం వద్ద మగు భ్లల్అహ్మద్ గార్డెన్‌లో మరణిస్తున్న చెట్లను అధ్యయనం చేశారు. ఇది స్పియర్‌రాట్ వ్యాధి కాదని, కేవలం కాండం కుళ్ళు తెగులు మాత్రమేనని నిర్ధారించారు. సత్తుపల్లి పరిసరాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నదని, అంతేతప్ప బయట ప్రచారం జరిగినట్లు పామాయిల్ తోటలకు ఎలాంటి ముప్పు లేదని ఆయన ప్రభాతవార్తకు వివరించారు. ఏడాది వయసు దాటిన లేత తోటల్లో యాజమాన్య పద్ధతుల్లోని అవగాహనా లేమి కారణంగా కొన్ని కొనితెచ్చుకున్న జబ్బులు తప్పడంలేదన్నారు. ఇందులో ప్రధానంగా కాండం-మొవ్వు కుళ్ళులు అధికంగా కనిపిస్తున్నాయని, స్టెమ్ ఊరుతూ పొత్తులు మొదలైన పరిస్థితుల్లో డ్రిప్ స్ప్రింకర్లను దానికి దగ్గరగా ఉంచేస్తున్నారని, దీంతో ఈ నీరంతా ట్రంక్‌భాగంలో నిల్వఉండి, అక్కడ ఫంగస్ ఏర్పడుతున్నదన్నారు. మూడేళ్ళ వయసు నిండిన చోట్ల గెలలు నరుకుతున్నప్పుడు కూడా మట్టలను చెట్టునుంచి పూర్తిగా తొలగించని కారణంగా ఈ సమస్య మరీ ఎక్కువ అవుతున్నదని బాలకృష్ణ తన పరిశీలనాంశాన్ని వివరించారు. కాబట్టి రెండేళ్ళు దాటిన తోటల్లో ఖచ్చితంగా డ్రిప్ స్ప్రింకర్లను ట్రంక్‌నుంచి దూరంగా అమర్చుకోవాలని, సాధ్యమైనంతలో మొదళ్ళను శుభ్రంగా, పొడిగా ఉంచుకునేలా చూస్తే ఈ సమస్య రాదన్నారు. గెలలు నరికేప్పుడు వాటికి అయ్యే చిన్నపాటి గాయాల్లోనూ తేమ ఉండి అదికూడా కాండం కుళ్ళు తెగులుకి దారితీసి, మొదట్లో దీన్ని చూసుకోకుండా అశ్రద్ధ చేయడం మూలంగా ఒక్కోసారి ఈ చెట్టునే వేళ్ళతో సహా పెకిలించి వేయాల్సిన పరిస్థితి వస్తున్నదని చెప్పారు. ఎక్కడైనా మానుకి కుళ్ళ ఉన్నట్లు కనిపించిన వెంటనే అందులోని రసిని తీసివేసి ఫంగిసైడ్ చికిత్స(బావిస్టిన్ ముద్దని అక్కడి కూర్చడం) చేయాలని సూచించారు. కొన్నాళ్ళుకు గాయం మాని మొక్క మళ్ళీ ఆరోగ్యంగా నిలబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఏస్థితిలోనూ మొక్కల మొదళ్ళలో మురుగునీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పడటం అనివార్యమన్నారు.

**మైక్రోన్యూట్రెంట్స్ ప్రధాన్యత గుర్తించాలి :**

అనేక ప్రాంతాల్లోని లేత తోటల్లో సూక్ష్మధాతు లోపాలున్నాయని, నేలల్లోని పోషకాల అసమానతలు ఇందుకు దోహదపడతాయని, కాబట్టి సకాలంలో జింకు-బోరాన్-మెగ్నీషియం లను నిపుణుల సలహా మేరకు వినియోగించాలని, ఇవి క్రమం తప్పకూడదని రైతులకు సూచిస్తున్నారు.

**సాంకేతిక పదాలతో మాకు పనిలేదు : బాధిత రైతులు**

ఇదిలా ఉంటే సత్తుపల్లి బాధితులు శనివారం నాటి పర్యవసానాలపై స్పందించారు. తాము పెదవేగి ఎన్ఆర్‌సి శాస్త్రవేత్తలకు తమ సమస్యను చెప్పామని, శాంపిళ్ళు సమర్పించిన మీదట వారు ఇచ్చిన సూచనలు పాటిస్తున్నామని అన్నారు. తోటల్లో ఆరోగ్యకర మొక్కలను కూడా ఐసొలేట్ చేయాలని, అత్యంత ఖరీదైన మందులు వాడాలని, ఈ మందులు కేవలం మొక్కల్లో వ్యాధినిరోధక శక్తి పెరగడానికి మాత్రమే అని వారు చెబితే ఆందోళన కలగదా అని ప్రశ్నించారు. అది స్టెమ్‌రాట్టా-స్పియర్‌రాట్టా ఇలాంటి సాంకేతిక పదాలతో తమకు పనిలేదని, అత్యవసరంగా తోటలోని మొక్కలను రిమూవ్‌చేయమంటే భయమేయదా అని నిలదీశారు. ఏది ఏమైనా ఇది ప్రమాదకరం కాదని సీనియర్ ఆఫీసర్లు రాజశేఖరరెడ్డి-రమణ లు కూడా ప్రభాతవార్తతో మాట్లాడుతూ ధైర్యం చెప్పారు. ఐతే వీరంటున్నట్లు సత్తుపల్లి శ్రీనివాసరెడ్డి తోటలో పరిస్థితి చక్కబడితే అంతే చాలు. ఎందుకంటే ఎన్ఆర్‌సి వారు సూచిస్తున్నట్లు ఇది చాలా ఖరీదైన చికిత్స. ఇదే సమస్య సామాన్య రైతుకి ఎదురైతే గాల్లో దీపం పెట్టడం తప్ప ఖర్చుకి తట్టుకోలేడు. చూద్దాం ఏం జరుగుతుందో. ఇంత డబ్బుపెట్టి చేయించిన వైద్యం ఫలితాలనివ్వాలనే కోరుకుందాం.

---



## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు**

**మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :**

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు కోర్టు ఆవరణలో మండల లీగల్ ఏయిడ్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశం, రాష్ట్రం ఉన్నత న్యాయస్థానాలు కల్పించిన లోక్ అదాలత్ వేదికలను వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి ఒకరిపై మరొకరు పెట్టుకున్న కేసులు పంతాలకు, పట్టింపులకు పోయిన భార్యభర్తల కేసులు మంచి వాతావరణంలో ఇరువురికి నచ్చిన పెద్దల సమక్షంలో కూర్చొని ప్రశాంతంగా కేసులు రాజీ చేసుకోవాలని తద్వారా రాజీ పడిన కేసులు లోక్ అదాలత్‌లో కొట్టివేయించుకుని ప్రశాంత జీవితం పొందాలని ఆయన సూచించారు. రాజీపడదగిన కేసుల్లోని కక్షిదారులు మాత్రమే లోక్ అదాలత్ ద్వారా తక్షణ ఉపశమనం పొందగలరన్నారు. ఈ సమావేశంలో బార్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, సెక్రటరీ చిర్రా రవి, మండల లీగ్ సెల్ న్యాయవాది సర్వేశ్వర్‌రావు, న్యాయవాదులు సావిత్రి, పద్మావతి, రామ్మోహన్‌రావు, శైలజా, సంధ్య, లావణ్య, వాసవి, భాస్కర్, రాము, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

---

## డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



**జూలూరుపాడు, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:**

మండలంలోని మాచినేనిపేట బ్రాంచ్ పోస్టాఫీస్‌లో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా అందించే వివిద రకాల పొదుపు పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి అన్నారు. ఇటువంటి డీసీడీసీ లాంటి వివిధ కార్యక్రమాలు కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న బ్రాంచ్ ఆఫీస్‌లు, సబ్ ఆఫీస్‌ల పరిధిలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఏఎస్పీ రంజిత్‌కుమార్ చౌదరి, సర్పంచ్ గిరి, అంగన్‌వాడీ లలిత, పోస్టల్ మెయిల్ ఓవర్‌షీల్ సత్యనారాయణ, రాజేందర్ నాయక్, సుజానతగర్ సబ్ పోస్టాఫీస్ పరిధిలోని అన్ని బ్రాంచ్ పోస్టాఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

## వార్డుల్లో ప్రజాపాలన గ్రామసభలు



**పాల్వంచ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణంలోని 14వ వార్డులోని రెండు ప్రజాపాలన అభయహస్తం ధరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ ఏర్పాట్లపై పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామితో చర్చించి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొర్రాజుల విజయ్, రాము నాయక్, రవూఫ్, గౌస్, లాలు నాయక్, గిరి, శ్రీనివాస్‌లు చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు. ధరఖాస్తులను ఆర్పీల ద్వారా మాత్రమే ఇంటింటికీ పంపిణీ చేయాలని వేరే వ్యక్తుల ద్వారా కానీ, ఆర్పీలకు సంబంధించిన కుటుంబ సభ్యులకు కానీ ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

---

## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:**



నూతన సంవత్సర వేడుకలను ప్రతీ ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి ఉంటుందని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా సామాన్య ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా ఈ వేడుకల సమయంలో యువత మద్యం మట్టుతో వీరంగం సృష్టించకూడదని, వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలుశిక్ష ఉంటుందని అన్నారు.

---

## నేషనల్ కౌన్సిల్ సమావేశంలో టీఎన్‌జీవో నాయకులు

**కొత్తగూడెం, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:**



ఆలిండియా కౌన్సిల్ సమావేశం కోల్‌కత్తాలో జరిగింది. ఈ సమావేశంలో టీఎన్‌జీవో అధ్యక్షుడు అమరనేని రామారావు ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది. సీపీఎస్ రద్దు, ఆదాయ పన్ను పెంపు, అవుట్ సోర్సింగ్ విధానం, క్రమబద్ధీకరణ చేయడం అంశాలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మారెం జగదీశ్వరరావును సమైక్య ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, ఉష, విజయ లక్ష్మీ, డెక్క నరసింహారావు, సోమయ్య, ఉషారాణి, కల్యాణి, శైలజ, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# రాములోరి అక్షింతలతో ప్రదర్శన

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలతో ఖమ్మం నగరం గాంధీ చౌక్‌లో శోభా యాత్ర జరిగింది. భక్తుల అత్యంత ఆనందోత్సవాల మధ్య జరిగిన ఈ ప్రదర్శనలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు యర్రం బాల గంగాధర్ తిలక్ పాల్గొన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం దశాబ్దాలుగా భక్త కోటి ఎదురుచూశారని తిలక్ తెలిపారు. భక్తుల చిరకాల స్వప్నం నేడు సాకారమైందని పేర్కొన్నారు. అయోధ్య రామాలయ నిర్మణ స్ఫూర్తితో యావత్ భారత్ ఆధ్యాత్మిక చైతన్యాన్ని పొందుతుందన్నారు. శ్రీరాముని చల్లని దీవెనలు, ఆశీర్వాదాలకు రామ భక్తులందరు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన నిర్వాహకులుగా మిట్టపల్లి శ్రీనివాస్, సంధ్యా రాణి, కోయిల వీరభద్రం, వాసవి, గుండపునేని ఉదయ్ కుమార్, ఉమారాణి, పెనుగొండ ఉమాశంకర్, రాధికా రాణి, అర్చకులు ముదుంబై పవన్ కుమార్, బాలామ్మా, భక్తమండలీ సభ్యులు కోదుమూరి శ్రీనివాస్ మూర్తి లక్ష్మీ, కలకోట జగన్ మోహన్ రావు, పుష్పావతి, మిట్టపల్లి సత్యనారాయణ, లక్ష్మీ కుమారి, నాయిని శేషమ్మ, నాంపల్లి సులోచన, కందిబండ నర్సింహారావు దంపతులు, మైలా వరపు భద్రయ్య దంపతులు, తోట రంగారావు, దమయంతి, బిక్కుమళ్ళ శ్రీనివాస్, శ్రీ దేవి, గీత యుగంధర్, వెంకన్న పాల్గొన్నారు.








## 45వ డివిజన్‌లో ప్రజాపాలన ఇంటింటికి అప్లికేషన్ పంపిణీ కార్యక్రమం

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

మాజీ మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులతో గెలిచిన 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంను అప్లికేషన్ ఫారంను ఇంటింటికి మున్సిపల్ అధికారులతో కలిసి తిరుగుతూ పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు జక్కుల లక్ష్మయ్య, ఆదినారాయణ, డివిజన్ అధ్యక్షులు గుమ్మడి వెల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వల్లూరి విజయ్, మేన మహేష్ గుప్తా, చంద్రకాంత్, ఇక్బాల్, అంగన్వాడీలు, ఆర్పీలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 30, ప్రభాతవార్త ః




స్థానిక శ్రీనగర్ కాలనీలోనీ రెజోనెన్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతుండగా రాబోయే సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు డ్యాన్సులతో, పాటలతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకోవాలని, ఇంకా మంచి అలవాట్లు అలవర్చుకుని, అవధులు లేని ఉత్సాహంతో ముందుకు సాగాలని, మీ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సంతోషపరిచే విధంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ.... పాత సంవత్సరంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని, పాత సంవత్సరంలో మంచి సంగతులను కొత్త సంవత్సరంలో రెట్టింపైన ఉత్సాహంతో విద్యను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులకు, తల్లిదండ్రులకు నూతలన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## అభయ హస్తం ఆరు గ్యారంటీల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**-జెడ్పి సీఈవో విద్యాలత**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి సీఈవో విద్యాలత తెలిపారు. శనివారం మోరంపల్లి బంజర్‌లో జరుగుతున్న అభయ హస్తం ఆరు గ్యారంటీల కార్యక్రమంలో ఆమె పాల్గొని లబ్ధిదారులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు రశీదును కచ్చితంగా ఇవ్వాలన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేకపోయిన దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు అప్‌డేషన్ పేరుతో మీ సేవా కేంద్రాలకు జనం వెళ్లాల్సిన అవసరం ప్రస్తుతానికి లేదన్నారు. పాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరు ఉన్నంత మాత్రాన ఏమి కాదన్నారు. మీ సేవా కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూళ్ళు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. దరఖాస్తులు ఇంటింటికి అధికారులే పంపిణీ చేస్తారన్నారు. ఇంటికో దరఖాస్తు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనంగా కావాల్సి వసేప్త పంచాయతీ కార్యదర్శుల వద్ద తీసుకోవాలన్నారు. అభయ హస్తం ఆరు గ్యారెంటీల కార్యక్రమంలో భాగంగా శనివారం 20 నాగినేని ప్రోలు మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీలలో ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మోరంపల్లి మొత్తం 1407, ఇరవెండి 621, నాగినేనిప్రోలు మొత్తం 1930, మొత్తం(3జీపీస్)-3958 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిరుమల చారి, ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ సునీల్ శర్మ, వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్, సర్పంచ్, సెక్రటరీలు బాలయ్య, బి.భవాని, కిరణ్‌కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పథకాలు పేదలకు అందుతాయి



**-ఆరు పథకాలు ప్రజల వద్దకు వచ్చేలా ప్రభుత్వ పాలన**

**-మణుగూరు మున్సిపాలిటీ రాజుపేటలో ప్రజాపాలన ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 ః

అన్ని ప్రభుత్వ పథకాలు పేదప్రజలకు అందుతయాని అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం ఆరు గ్యారంటీల అమలుకు ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామం నందు అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నూటికి నూరు శాతం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలు అందుతాయని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యచరణను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాల అమలులో అధికారులు కాని, ఇతరులు కాని డబ్బులు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చిన, ఏ కష్టం ఉన్న నేరుగా మణుగూరులో ఉన్న ప్రజా భవన్‌కు ఏ సమయంలోనైనా రావచ్చుని అని, మీకు అండగా నేను ఉంటానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను పరిశీలించిన జెడ్పీసీఈవో విద్యాలత

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 ః

మణుగూరు మండలంలో శనివారం జెడ్పీసీఈవో విద్యలత పర్యటించి ప్రజాపాలనను పరిశీలించారు. మండలంలోని దమ్మక్కపేట గ్రామంలో ప్రజాపాలనలో ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆమె పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ధరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, ఏఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తుల వెల్లువ

అశ్వాపురం,డిసెంబర్30,ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల అమలుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. శనివారం మల్లెలమడుగు పంచాయతీలోని రైతువేదికలో సర్పంచ్ కోడి కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో తహశీల్దార్ నరేష్ ఎంపీడీఓ వరప్రసాద్ రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కొల్లు జ్యోతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. నేటి గ్రామసభలో దరఖాస్తులు అందజేయనివారు రెండవ తారీఖున పంచాయతీ కార్యదర్శికి అందజేయవచ్చని తెలిపారు. మల్లెలమడుగు గ్రామసభలో మహాలక్ష్మి రైతు భరోసా పథకం ఇందిరమ్మ ఇండ్లు గృహజ్యోతి చేయూత పథకాలకు 21కౌంటర్ల ద్వారా 922దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు మండల ప్రత్యేక అధికారి బానోత్ వీరన్న ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కిషోర్ ఎంపీఓ శ్రీనివాస్ పీఆర్ఏఈ చక్రధర చారి ఐకేపీ సీసీలు బత్తిన కళావతి రాధారెడ్డి విజయలక్ష్మి శోభారాణి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతుబంధు ఫించన్లపై లబ్దిదారులు ఆందోళన చెందవద్దు

అశ్వాపురం,డిసెంబర్30,ప్రభాతవార్త.



రైతుబంధు ఫించన్లపై లబ్దిదారులు ఆందోళన చెందవద్దని ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ఆందోళనకు గురిచేసే వ్యక్తుల మాటలు నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని ప్రజలకు భరోసానిచ్చారు.

## వరంగల్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

రఘునాథపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త :



రానున్న పార్లమెంట్‌తోపాటు స్థానిక సంస్థ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. శనివారం మండలంలోని ఫతేషాపూర్ గ్రామంలో అశ్వరావుపల్లి గ్రామానికిచెందిన గ్రామ రైతు కోఆర్డినేటర్ నిమ్మ కృష్ణారెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్‌నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కొళ్ల రవిగౌడ్, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మీ, తోటకూరి రమేష్, ఎడ్ల భాస్కర్, మంద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాదరణ ప్రచారాలు నమ్మకండి

### తహసీల్దార్ వీరభద్రప్రసాద్

పినపాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త



ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించి బయట ప్రచారం జరుగుతున్న నిరాధారమైన వార్తలు నమ్మవద్దని తహసీల్దార్ వీరభద్రప్రసాద్ సూచించారు. ఇ.బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి ప్రజాపాలన కేంద్రాల్లో పాల్గొని మాట్లాడుతూ దరఖాస్తులకు ఆదాయం, కమ్యూనిటీ సర్టిఫికెట్లు జత పరచాల్సిన అవసరం లేదని తెలిపారు. పినపాక మండలం ఆధార్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ ఉన్నా మార్పడం, సవరణలు అవసరం లేదని, ఆధార్, రేషన్‌కార్డు, జిరాక్స్, ఒకపాస్ ఫొటో పెడితే సరిపోతుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లా ఉంటే దరఖాస్తులు తీసుకోరని, ఆదాయం, కుల ధ్రువీకరణలు అడుగుతున్నారని వచ్చే పుకార్లను నమ్మవదని ఆయన సూచించారు. సలహాలు, సూచనల కొరకు ప్రజలు హెల్ప్ డెస్క్, రెవెన్యూ, ఎంపిడిఓ, ఎంపిఓ, గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడి సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులను సంప్రదించాలని చెప్పారు. ఇతర వివరాలకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ 08744-241950కు కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాంప్రసాద్, ఏడిఇ తాతారావు, అధికారులు పాల్గొన్నారు.

## వేడుకల్లో హద్దులు దాటితే చర్యలు తప్పవు

### సిఐ శివప్రసాద్

పినపాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకల్లో యువత హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవని ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలపై పోలీసు శాఖ ఆంక్షలు అమలులో ఉంటాయని సిఐ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్‌లతో పాటు తనిఖీల కోసం ప్రత్యేక బృందం చేత నిరంతరం నిఘా ఏర్పాట్లు చేశామన్నారు. రోడ్లపై విచ్చలవిడిగా తిరిగే బైక్ రైడర్లపైన ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే కేసులతో పాటు జైలు శిక్ష, లైసెన్సు రద్దు తప్పదని హెచ్చరించారు. న్యూఇయర్ వేడుకలను యువత ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని సూచించారు. రెస్టారెంట్లు, హోటల్స్ లో డిజెలకు పోలీసు శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేవని అన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ జరుపుకునే సంబరాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## విద్యుత్ ఉద్యోగులకు జీపీఎఫ్ అమలు చేయాలి

### -డిప్యూటీ సీఎంకు వినతి పత్రం

### అందజేసిన 1535 సంఘం నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :

రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శనివారం మణుగూరు బీటీపీఎస్ నందు 5535 కార్మిక సంఘం నాయకులు కలిసి విద్యుత్ ఉద్యోగులందరికి జీపీఎఫ్ అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం బీటీపీఎస్ రీజన్ అధ్యక్షులు వి.ప్రసాద్, రాంచందర్, శ్రీధర్, శ్రీను, వెంకటేశ్వర్లు, హుస్సేన్, రవిచంద్ర, అనిల్, వెంకటరమణ, శ్రీహరి, గోపి, వీరబాబు, సునిత, రమణ తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తు ఫారాలను అధికారులే అందిస్తారు

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాంప్రసాద్

పినపాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త




ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాల దరఖాస్తు సంబంధించిన ఫారాలను అధికారులు అందజేయడం జరుగుతుందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాంప్రసాద్ అన్నారు. ప్రజాపాలన మూడో రోజు శనివారం మండలంలో జానంపేట, ఇ.బయ్యారం, తోగ్గూడెం పంచాయతీల్లో కొనసాగింది. గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ వీరభద్ర నరపసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం కేంద్రానికి వచ్చిన ప్రజలతో వారు మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలు బయట కొనుగోలు చేయవద్దన్నారు. ప్రతి ఒక్కరికి దరఖాస్తు ఫారాలను అందిస్తారని తెలిపారు. డిసెంబర్ 31, జనవరి 1 సెలవు రోజుల్లో తప్ప జనవరి 6 వరకు దరఖాస్తులు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, అధికారులు పాల్గొన్నారు.

## మణుగూరులో డిప్యూటీ సీఎం భట్టికి ఘన స్వాగతం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :



మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ బీటీపీఎస్‌కు శనివారం విచ్చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుండి మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని హెలిప్యాడ్‌కు రావడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో పాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్దఎత్తున తరలివచ్చి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :

మణుగూరు మండల మహిళ సమాఖ్య నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నూతన మండల కార్యదర్శిగా నాగెల్లి నిర్మల, అధ్యక్షురాలుగా ఎం.సమ్మక్క, గౌరవ అధ్యక్షురాలుగా పాయం లక్ష్మీ, జర్పుల వీరమ్మ, లింగమల్ల కళావతి, ఉపాధ్యక్షురాలుగా బొల్లి నర్సమ్మ, కొడిమల్ల సుజాత, సహాయ కార్యదర్శులుగా ఎనమల నాగమణి, బొల్లి నర్సమ్మ, కోశాధికారిగా జగ్గు విజయలక్ష్మీ, కార్యవర్గ సభ్యులుగా కావ్య, లత, బద్రి, దుర్గ, వరలక్ష్మీ, శాంతి, ప్రమీలతోపాటు మరికొంత మందిని ఎన్నుకున్నట్లు తెలిపారు.



## ప్రజా పాలనను ప్రతిష్టాత్మకంగానిర్వహించాలి



*మరిపెడ,డిసెంబర్30,ప్రభాతవార్త*

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి అర్హులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఓ సన్యాసయ్య అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డుల్లో మూడవరోజు ముమ్మరంగా కొనసాగుతున్న ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణను క్షేత్రస్థాయిలో కమిషనర్ రాజుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ధరఖాస్తుల సమర్పణ కొరకు వచ్చే ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలన్నారు. ధరఖాస్తు ఫారాలను జీరాక్స్ సెంటర్ వారు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీలకు అతీతంగా అందరి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో మున్సిపల్ ఆర్.ఐ మురళీకృష్ణ, మిషన్‌భగీరథ, మెప్మా, ఆరోగ్యశాఖ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంనాయక్‌కు నివాళులు



*కురవి,డిసెంబర్30,ప్రభాతవార్త*

మండలంలోని లింగతండా గ్రామానికి చెందిన జర్పుల సీతారాంనాయక్ ఇటీవల మరణించగా శనివారం సిపియం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధైర్యపడొద్దని ఎల్లప్పుడూ సిపియం అండగా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో ఆమెడ నాగయ్య, సిపిఎం మండల కార్యదర్శి మలేడి కోటయ్య, కార్యవర్గ సభ్యులు నల్లపు సుధాకర్, గంధసిరి శ్రీనివాస్, మాలోతు కిషన్‌నాయక్, కట్ల కృష్ణ, బానోత్ సీతారాంనాయక్, జర్పుల హరి, బోడ బాలు, ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



*కురవి, డిసెంబర్30,ప్రభాతవార్త*

మండలకేంద్రంలో శనివారం ఎక్కెటి వెంకటరెడ్డి అనారోగ్యంతో మరణించగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ కుమార్ నాయకులతో కలసి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట ఎర్ర నాగేశ్వర్‌రావు, ఎస్ఎంసి చైర్మన్ మిరియాల లక్ష్మయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, నాయకులు పుల్లారెడ్డి, కృష్ణయ్య, వీరయ్య తదితరులు ఉన్నారు.

## శుభకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కనకయ్య



*గార్ల, డిసెంబర్30 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుడు, సొసైటి డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, మండల కాంగ్రెస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, నాయకులతో కలిసి ఆయన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొని తేనేటి విందు స్వీకరించారు. ఈకార్యక్రమంలో నాయకులు హతీరాంనాయక్, కోలాకుమార్, రావూజీనాయక్, అశోక్, పసుపులేటి రామారావు, మోత్కూరి విద్యాసాగర్, ఇమ్రాన్, పిల్లలమర్రి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పగలు ప్రతీకారాలకు వెళ్లకుండా శాంతియుతంగా ఉండాలి

### -జిల్లా ప్రిన్సిపల్ జెడ్జి చంద్రశేఖరప్రసాద్




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్30,ప్రభాతవార్త*

ప్రజలు పగలు, ప్రతీకారాలకు వెళ్లకుండా శాంతయుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టులో జరిగిన లోక్‌అధాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా భార్యభర్తల గొడవ కేసును రాజీ చేసి ఇద్దరిని కలిపామని అనంతరం అన్నదమ్ముల భూతగాద కేసు, భర్త మెయింటనెన్స్ కేసులను పరిష్కరించి రాజీపడిన కక్షిదారులకు స్వయంగా జిల్లా జెడ్జి పుష్పగుచ్చం అందజేశారు. చిన్నచిన్న కేసులను మానవ సంబందాలను దృష్టిలో పెట్టుకొని పగలు, ప్రతీకారాలు కోపాలకు వెళ్లకుండా మంచి మనసుతో ఆనందంగా సుఖ సంతోషాలతో జీవితాలను గడపాలని తెలిపారు. చిన్న గొడవలతో అనేక కుటుంబాలు రోడ్డున పడినసందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ప్రతీకారాలకు వెళ్లి పోలీస్ స్టేషన్‌లు, కోర్టుల చుట్టూ తిరిగి తమ విలువైన జీవితాన్ని వృధా చేసుకోవద్దని కక్షిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్‌జెడ్జి సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, సివిల్‌జడ్జి మౌనిక, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ వెంకటస్వామి, చిలుకమారి వెంకటేశ్వరుల జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న ప్రజాపాలన

*కురవి,డిసెంబర్30,ప్రభాతవార్త*

మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందకుండా ధరఖాస్తులను సమర్పించాలని ఈ నెల 6వరకు ధరఖాస్తులను తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి ఎంపివో రఘుపతి, ఎలక్ట్రికల్ ఏఈ శారధ, ఆర్.ఐ రవికుమార్, సిసి రామారావు, కానిస్టేబుల్ రమేష్, స్థానిక కార్యదర్శి రాము, అంగన్వాడీ టీచర్స్ సూలోచన, జ్యోతి, రాజేశ్వరి, ఏఎన్ఎం సక్సేనా, కీర్తన, ఆశా వర్కర్లు వెంకటలక్ష్మి, తిరుపతమ్మ, కార్యదర్శులు నవీన్, ప్రభాకర్‌రెడ్డి, మనోజ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## నేడు వాహనాల ఎంపికకై లక్కీడ్రా

*ఇల్లందు,అర్బన్,డిసెంబర్29, ప్రబాతవార్త:*



ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో నేడు వాహనాల ఎంపికకు సంబందించిన లక్కి డ్రాను తీయనున్నట్లు జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.ఒక నాన్ ఏసీ బహుళ ప్రయోజానలకు సంబంధించిన వాహనం కోరకు దరఖాస్తు చేసుకున్న వారిలో ఒకరిని లక్కీ డ్రా ద్వార 30తేది సాయంత్రం జీఎంకార్యలయం ప్రాంగణంలో సాయంత్రం 3.30 నిమిషాలకు టెండర్ దారుల సమక్షంలోనే డ్రా తీయనున్నట్లు తెలిపారు.వాహన ఏర్పాటు కోసం గత నెలలో దరఖాస్తులు కోరటం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ పాలనతోనే ప్రజా సంక్షేమం సాధ్యం



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్29, ప్రబాతవార్త:*

కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగ ఉంటారని కౌన్సిలర్ కటకం పద్మావతి అన్నారు.శుక్రవారం వారి వార్డులో చేపట్టిన ఆరు గ్యారంటీల పథకం కార్యక్రమంలో పాల్గొన్న అమె మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగ చేపట్టిని ప్రజాపాలన కార్యక్రమం ద్వార పేద ప్రజలకు ఆందించే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేసే దిశగ ప్రభుత్వం చోరవ చూపటం అభినందనీయమన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ రూపొందించిన ఆరు గ్యారింటల సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంచేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో బృందాలుగా ఏర్పడిన అధికారులు సిబ్బంది,ప్రజలకు ఉచితంగ దరఖాస్తులుఅందజేసి వారి వద్ద నుంచి తిరిగి తీసుకోవటం జరుగుతుందన్నారు.పథకాల అమలు విషయంలో దళారులను నమ్మ వద్దని,ఇలాంటి వారు ఉంటే వారిపైకఠిన చర్యలు తప్పవన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహిలలకు ఉచిత బస్ ప్రయాణం,ఆరోగ్య శ్రీ పథకం పరిధిని రూ.10లక్షలకు పెంచటంజరిగిందన్నారు.ఈ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ప్రజలకు అన్ని సౌకర్యలు కలిపించాలన్నారు.అదికారులు,ప్రజా ప్రతినిధులు సమిష్టిగాపనిచేయాలలిని ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయవద్దన్నారు.వార్డు ప్రత్యేక అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సైను కలిసిన కాంగ్రెస్ నాయకులు

*గార్ల, డిసెంబర్30 ప్రభాతవార్త:*



గార్ల మండల నూతన ఎస్సైగా పదవీబాధ్యలు బాధ్యతలు చేపట్టిన నిమ్మతోట జీనత్‌కుమార్‌ను శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు వీరన్న,లు నాయకులు ఎస్సైను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు కోలాకుమార్, జాటోత్ రమేష్, హతీరాం, వీరన్న, తదితరులున్నారు.

# ఐదు పంచాయతీల్లో 1926 దరఖాస్తులు

**దమ్మపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఐదు గ్యారెంటీలకు సంబంధించి ప్రజాపాలన గ్రామ సభలు విజయవంతంగా జరుగుతున్నాయి. శనివారం దమ్మపేట మండలంలో అల్లిపల్లి, గణేష్‌పాడు, జమేదార్‌బంజర, పార్కెలగండి, శ్రీరామపురం గ్రామ పంచాయతీలలో గ్రామ సభల జరగ్గా మొత్తం 1738 కుటుంబాలకు సంబంధించి 1926 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందులో అల్లిపల్లిలో 175 కుటుంబాలకు గాను 248 దరఖాస్తులు, గణేష్‌పాడులో 275 కుటుంబాలకు గాను 261 దరఖాస్తులు, జమేదార్ బంజరలో 423 గృహాలకు గాను 447 దరఖాస్తులు, పార్కెలగండిలో 480 గృహాలకు గాను 590 దరఖాస్తులు, శ్రీరామపురం గ్రామంలో 385 కుటుంబాలకు గాను 380 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇదలా ఉండగా 28వ తేదీ నుండి నేటి వరకూ అనగా మూడు రోజులకు సంబంధించి మండల వ్యాప్తంగా 5324 కుటుంబాలకు గాను 5299 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వివరించారు.

జనవరి 2న 7 ప్రాంతాల్లో గ్రామ సభలు

ఆదివారం, సోమవారం సెలవుల నేపధ్యంలో జనవరి 2వ తేదీన మండలంలో 7 ప్రాంతాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ గ్రామ సభలు జరుగుతాయని అధికారులు తెలిపారు. వీటిలో కొత్తపేట ఎంపిపిఎస్ స్కూల్, దమ్మపేట హైస్కూల్, మార్కెట్ యార్డు, దమ్మపేట సిపిఎస్ స్కూల్, బంజారా కాలని అంగనవాడీ సెంటర్, అర్బన్ కాలనీ రామాలయం, నల్లకుంట స్కూల్ వద్ద ఉదయం 8గంటల నుండి ఐదు గ్యారెంటీలకు సంబంధించి అభయహస్తం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం ప్రజలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ శనివారం ఓ ప్రకటనలో జిల్లా ప్రజలకు నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీస్‌లతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, షిటీమ్స్‌తోపాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీస్‌లు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. ఈ వేడుకలను ప్రజలు అర్థరాత్రి 12.30లోపు ముగించుకోవాల్సి ఉంటుందని సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని కావున మద్యం సేవించి వాహనాలు నిర్లక్ష్యంగా పడరాదని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని కావున పోలీస్‌ల సూచనలు పాటిస్తూ నిర్ణీత సమయంలో వేడుకలను ముగించుకొని ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రజలకు ఇబ్బందులు పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు. లేకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## "ప్రజాపాలనే" ప్రభుత్వ లక్ష్యం - జారే



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 30, ప్రభాతవార్త** ప్రజలకు పాలనను మరింత చేరువ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనేలక్ష్యంతో తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా "ప్రజాపాలన" కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని అశ్వారావుపేటశాసన సభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయహస్తం గ్యారంటీల అమలుకై జనవరి 6 వరకు ధరఖాస్తులుస్వీకరించటం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని,పథకాలలో ఎవరికి ఏది అవసరమో గుర్తించి ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. నాయకులు, కార్యకర్తలుగడపగడపకు ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. "ప్రజాపాలన" కార్యక్రమంలోపలువురి నుండి ధరఖాస్తులు స్వీకరించి రశీదులు అందజేశారు. జారే వెంట కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులువనమా గాంధీ, పర్సా వెంకటేశ్వరరావు, భీముడు, రమణారావు తదితరులు ఉన్నారు.

## మండల ప్రజల, రైతుల సమస్యలు తీర్చుతా

**వలిగొండ ప్రభాతవార్త:** వలిగొండ మండల ప్రజల, రైతుల అవసరాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమస్యలు తీర్చుతానని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజాసమస్యలను తెలుసుకొని తీర్చుతానని అన్నారు. మండలంలోని, పట్టణంలోని ప్రజలకు ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని, గత ప్రభుత్వంలో పార్టీ కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీల కతీతంగా ప్రతి లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు.

## దరఖాస్తులు స్వీకరించిన ఎంపిపి



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** మండలంలో శనివారం జరిగిన అభయహస్తం ఐదు గ్యారెంటీలకు సంబంధించిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని మామిళ్ళవారిగూడెం, గుర్రాలచెరువు, తిరుమలకుంట, నారంవారిగూడెం పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగిన గ్రామ సభలను ఎంపిపి పరిశీలించారు. ప్రజలు పలు పథకాల కోసం అందించిన దరఖాస్తులను స్వీకరించి ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశల్దార్ కృష్ణప్రసాద్, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మందు, వినోదాలు, చిందులు వద్దు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం పురస్కరించుకొని యువత మందు, వినోదాలు, చిందులకు యువత దూరంగా ఉండాలని పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసం బుచ్చిరాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కోయరంగాపురం గ్రామంలో కుంజా అర్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బుచ్చిరాజు పాల్గొని మాట్లాడారు. సామ్రాజ్యవాద విష సంస్కృతిని విద్యార్థులు, యువకులు వ్యతిరేకించాలని ఒక్కరోజు ఆనందం కోసం వాహనాలను వేగంగా నడిపి తమ నిండైన ప్రాణాలను తీసుకుంటున్నారని కావున యువత వీటికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్స రామకృష్ణ, ఒరుగంటి శ్రీను, బాడిస లక్ష్మణరావు, కంగల గోవిందరావు, గొంది లక్ష్మణరావు, కాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## దమ్మపేటలో జనవరి 2న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**దమ్మపేట ఏజెన్సీ,డిసెంబర్ 30, ప్రభాతవార్త:** దమ్మపేట గ్రామ పంచాయతీలో జనవరి 2, 3వ తేదీలలో ప్రజాపాలన గ్రామ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ నిర్వహించబడుతుందని ఎంపిడివో నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 2వ తేదీన ఉదయం 8. గంటల నుండి సాయంత్ర 5. గంటల వరకు ప్రజా పాలన గ్రామ సభలు



నిర్వహించబడుతున్నాయని ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని కొత్తగూడెం, ఎంపిపిఎస్‌లో 2 కౌంటర్లు, జెడ్పిఎస్ఎస్ స్కూల్‌లో 2 కౌంటర్లు, మార్కెట్ యార్డు బజారులో 3 కౌంటర్లుచ, దమ్మపేట సిపిఎస్ స్కూల్‌లో 1 కౌంటర్, బంజర కాలనీలో అంగన్ సెంటర్‌లో 2 కౌంటర్లు, అర్బన్ కాలనీ రామాలయంలో 2 కౌంటర్లు, నల్లకుంట స్కూల్‌లో 1 కౌంటర్ ఏడు సెంటర్‌లలో 13 కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించబడుతాయని తెలిపారు. ప్రజల దరఖాస్తులను పూర్తి స్థాయిలో నింపుకొని ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోట్, రేషన్‌కార్డు జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్‌లను జత పరిచి గ్రామ సభల కౌంటర్‌ల యందు సమర్పించాలని తెలిపారు. 2వ తేదీన గ్రామ సభల యందు దరఖాస్తు దారులు దరఖాస్తులు ఇవ్వలేని పక్షంలో 6వ తేదీ వరకు దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయవచ్చవని తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**దమ్మపేట ఏజెన్సీ,డిసెంబర్ 30, ప్రభాతవార్త:** స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో శరత్‌మాక్సి విజన్ కంటి ఆస్పత్రి ఖమ్మం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ ముజాహుద్దీన్ హాజరైనారు. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలో సుమారు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఆప్థమ్ పృధ్వీ, కౌన్సిలర్ రవి కమార్, అనీల్ కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. కంటి సమస్యలో హెవీ జెఎం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు.కళ్ల జోళ్లు అవసరమైన వారికి కళ్ల జోళ్లు తీసుకోవాల్సిందిగ తెలిపారు.ఆపరేషన్‌లు అవసరమైన వారికి తమ ఆస్పత్రికి రావాలని కోరారు. అనంతరం తహసీల్దార్ ముజాహుద్దీన్ మాట్లాడుతూ రిటైర్డు ఎంప్లాయిస్‌తో పాటు పేదలు కూడా ఈ శిబిరాలకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించాలని కోరారు.అందరికీ సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్‌ను, ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి శరత్ మాక్సి విజన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఆర్. అజయ్ కుమార్, సాంబయ్య, ప్రసాద్‌రావు, హైదర్, లక్ష్మమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, కంటి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం వేడుకలు

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ స్వప్న వివాహ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రాత్రి రాజాపేటలో రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేయించి పూలమాలలతో సత్కరించి శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల విశ్వనాధం, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, ఉప్పల రమేష్, గందె శంకర్, చట్లపల్లి శ్రీధర్, ఉప్పల నర్సింలు, కందుకూరు నాగరాజు, ఇమ్మడి శ్రీనివాసులు, బిజ్జాల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఆనుకొని కల్లు దుకాణం

## - గ్రామస్థులు, ఉపాధ్యాయులు తొలగించమన్నా నిర్వాహకునికి పట్టింపు లేదు
## -అధికారులు చొరవ తీసుకొని కల్లు దుకాణాన్ని తొలగించాలని ప్రజలు వేడుకోలు





**కొణిజర్ల ,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని ఓ ప్రబుద్ధుడు కళ్ళు దుకాణాన్ని ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులు, యువతను మత్తులోకి లాగే కార్యక్రమం మండల పరిధిలో బోట్లకుంట గ్రామంలో జరుగుతున్న వైనం. వివరాల్లోకి వెళితే పెద్దగోపతి గ్రామపంచాయతీ పరిధిలో గల బోట్లకుంట గ్రామంలో ప్రైమరీ స్కూల్ ప్రహారీగోడ ఆనుకొని ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని ఓ ప్రబుద్ధుడు ఆక్రమించుకొని ఆ స్థలంలో ఇళ్ళు ఏర్పరచుకొని కళ్ళు దుకాణం ఏర్పాటు చేసుకొని అటు సూనకల్ పిల్లలకు, యువతకు ఇటు గ్రామ ప్రజలకు ఇబ్బందికరంగా మారినటువంటి వైనం. ఈ విషయమై గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పలుమార్లు ఖాళీ చేయమని చెప్పినా కూడా లెక్క చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్థులు వాపోతున్నారు. అట్టి కబ్జాదారుడిపై అధికారులు తగు చట్టపరమైన చర్యలు తీసుకొని పాఠశాల విద్యార్థులు యువతను కాపాడి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయగలరని కోరుతున్నారు.

# ప్రజా పాలన గ్రామ సభలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్





**కారేపలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అభయ హస్తం గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ గ్రామ సభలను శనివారం దుబ్బతండా, మేకలతండా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలను ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ సత్య శివప్రసాద్ సందర్శించారు. ధరఖాస్తులు అందజేసి గ్రామ సభ యందు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి మండల తహాశీల్దార్ వంకాయలపాటి సురేష్‌కుమార్ తో పలు సూచనలు చేశారు. ధరఖాస్తులకు సంబంధించి రికార్డు రిజిస్టర్‌లను చూసి ప్రింటెడ్ రిజిస్టర్లు ఉండాలని తెలిపారు. లబ్దిదారులు అందజేసిన ధరఖాస్తును చూసి పొందుపరిచిన అంశాలపై వివరాలు ఎవరికైనా అర్థం కాకపోతే తెలపాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామ సభకు వచ్చే గ్రామ సభకు వచ్చే గ్రామస్తులకు లేకుండా ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలన్నారు. అదే విధంగా రైతులకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం లేకపోయినా సొంత భూమి కలిగి ఉండి సర్వే నెంబర్ సాగు వివరాలను తెలపాలన్నారు. రేషన్ కార్డుకు సంబంధించి ప్రత్యేకంగా ధరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని తెలుపుతూ సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు రేషన్ కార్డు ధరఖాస్తు ఫారం నమూనాను జిరాక్స్ తీసి పెడుతున్నారని ఆ అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ వంకాయలపాటి సురేష్‌కుమార్, పంచాయితీ సెక్రటరీ స్రవంతి, తండా దుబ్బతండా గ్రామ సర్పంచ్ భద్రమ్మ, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ధారావత్ పాండ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలన్నింటిని కచ్చితంగా అమలు చేస్తుంది...



**కారేపల్లి,డిసెంబర్ 30, ప్రభాతవార్త :** గడిచిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందపరచిన హామీలన్నింటిని కచ్చితంగా అమలు చేసి తీరుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన 6గ్యారంటీలలో ఇప్పటికే రెండింటిని అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. గ్రామాలలో ప్రజాపాలన సభలను నిర్వహిస్తున్న ప్రభుత్వం మరికొద్ది రోజులలోనే మిగతా గ్యారంటీలన్నింటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమకున్న అర్హతలతో గ్రామ సభలు నిర్వహిస్తున్న అదికారులకు సహకరించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను పొందేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్‌ల నాయకత్వంలో సింగరేణి మండలాన్ని అభివృద్ది పథంలో నడిపించేందుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల అమలు కోసం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మండల అధికార యంత్రా గాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఐదు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలు

## భారీగా దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులు





**కారేపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రప్రభ/త్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలో భారీ సంఖ్యలో లబ్దిదారులు ధరఖాస్తు చేసుకున్నారు. 3వ రోజు సింగరేణి మండలంలోని దుబ్బతండా, గుట్టకిందగుంపు, చీమలపాడు, నానునగర్‌తండా, రేగులగూడెం గ్రామ పంచాయితీలలో అభయహస్తం ప్రజా పాలనలో 6గ్యారంటీల అమలు కోసం ధరఖాస్తులను ఎమ్మార్వో, ఎంపీడీవో, డిప్యూటీ తహాశీల్దార్ సారథ్యంలో ధరఖాస్తులను స్వీకరించారు. అన్ని గ్రామ సభలలో ధరఖాస్తులను తీసుకున్న స్థానిక పంచాయితీ కార్యదర్శి రశీదును ధరఖాస్తుదారుడికి అందజేసి, రికార్డు పుస్తకంలో సంతకం తీసుకున్నారు. మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, డ్వాక్రా సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామసభలలో పాల్గొని ధరఖాస్తులు నింపడం, పూర్తి చేసిన ధరఖాస్తులు తీసుకోవడం, రశీదులు ఇవ్వడం తదితర విధులు నిర్వహించారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలుంటే ఒక పేపరుపై వ్రాసి జనరల్ కౌంటర్‌లో సమర్పించాలని అధికారులు తెలిపారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు, గ్రామ సభలను సందర్శించి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అజయ్‌కుమార్, ఆయా గ్రామ పంచాయితీల సర్పంచులు భద్రమ్మ, ఎట్టి రజిని, రామారావు, మాలోత్ కిషోర్, రాంజీ, ఈసం అరుణ, కార్యదర్శులు స్రవంతి, చంటి, ప్రవీణన తదితరులు పాల్గొన్నారు.




## నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి....



**కారేపల్లి,డిసెంబర్ 30, ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకలు చేసుకునే ప్రతి ఒక్కరు పోలీసు సూచనలు తప్పనిసరిగా పాటించాలని కారేపల్లి మండల ఎస్సై పుష్పాల రామారావు శనివారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, న్యూఇయర్ సెలబ్రేషన్ జరుపుకునే ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో మాత్రమే కేక్ కటింగ్ సెలబ్రేషన్ చేసుకోవాలని, రోడ్లపై కేక్ కటింగ్‌లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోపు మూసి వేయాలని, మైనర్లకు మద్యం అమ్మే దుకాణదారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్లపై నిర్లక్ష్యంగా అధిక వేగంతో, పెద్ద శబ్దాలు చేస్తూ వాహనాలు నడుపుతూ ఇతర సామాన్య జనాలకు ఇబ్బందులు కలిగే విధంగా వ్యవహరించరాదన్నారు. 31నాటి సాయంత్రం నుంచే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గడిచిన సంవత్సరం నుంచి కొత్త పాఠాలు నేర్చుకొని, కొత్త ఆశలతో నూతన సంవత్సరం 2024లోకి అడుగుపెట్టాలని, వివాదాలకు తావులేకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని మండల ప్రజలను కోరారు.

## ప్రజలు పుకార్లను నమ్మొద్దు....

**కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం పథకానికి కులం, ఆదాయ దృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు అవసరం లేదని కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య శనివారం అన్నారు. అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, జిరాక్స్, పాస్‌ఫోర్ట్ సైజ్ ఫోటో ఉంటే సరిపోతుందని అన్నారు. కుల, ఆదాయ పత్రాలు ఉండాలని ఆధార్ కార్డులో అడ్రస్ ఆప్‌డేట్ పై వచ్చే పూకార్లను నమ్మొద్దని సూచించారు. మీ సేవ నిర్వాహకులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రజా పాలన ధరఖాస్తులను ప్రతి కుటుంబానికి అందజేయడం జరగుతుందని తెలిపారు. ధరఖాస్తు ఫారాలను ఎవ్వరు కూడా కొనుగోలు చేయవద్దని అన్నారు. ధరఖాస్తు ఫారాలను విక్రయిస్తే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ విజయానికి ఇప్పటి నుండే కృషి చేయాలి



**కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** కామేపల్లి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య పాల్గొని మాట్లాడుతూ... పీఎం విశ్వకర్మ బీసీ వారికి ఒక వరమని ఆ ఫలాలు వారికి అందేలా చూడాలని అన్నారు. అదే విధంగా బ్యాంక్‌ల ద్వారా కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు సామాన్యులకు అందేలా చూడాలని అన్నారు. 17వందల బూత్ కమిటీలు 7అసెంబ్లీలలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం విస్తరించి ఉన్నదని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేస్తేనే రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం దిశగా ప్రయానించవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, భూక్యా శ్రీనునాయక్, పోలూరి రామచంద్రయ్యా, జిల్లా నాయకులు భాస్కర్‌నాయక్, కామేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొమ్మినేని భద్రయ్యా, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బాధితులకు న్యాయం చేస్తాం

గ్రామ సభలో ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్న బాధితులు -సింగరేణి పీవోతో చర్చించిన ఎమ్మెల్యే డా. రాఘుమయి





<u>సత్తుపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:</u>

సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇళ్లు దెబ్బతింటున్నాయని, ఏ సమయంలో ఇళ్లు కుప్పకూలి మీద పడుతాయోననే భయం గుప్పెట్లో బ్రతుకుతున్నామని, గత ప్రభుత్వ హయాంలో మా బాధలు ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర కాలనీ వాసులు శనివారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ఎమ్మెల్యే డా. రాఘుమయి దయానంద్ ముందు బాధితులు మొరపెట్టుకున్నారు. ప్రజా పాలన ఆభయ హస్తం 6 గ్యారెంటీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ప్రజా పాలన మూడవ రోజు మున్సిపాలిటీలోని 7,8,9,18 వార్డులతో పాటు మండలంలో బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, వేంసూరు మండలంలో లింగపాలెం, ఎర్రగుంటపాడు గ్రామాల్లో విజయవంతంగా జరిగాయి. గ్రామ సభలకు ముందుగా సభలో 6 గ్యారెంటీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని కమిషనర్ కె. సుజాత, తహసీల్దార్ యోగీశ్వరరావు, ఎంపిడిఓలు జయరామ్, రమేష్‌లు చదివి వినిపించారు. అనంతరం పైన జరిగిన గ్రామ సభలలో ఎమ్మెల్యే డా. రాఘుమయి దయానంద్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, జేవీఆర్ ఓసీ పీవో ఎస్. వెంకటాచారి, త్ ప్ ా సీ ల్ ా ర్ యోగీశ్వరరావులు పాల్గొనగా, ఎన్టీఆర్ నగర్ గ్రామ సభలో గత కొన్ని ఏళ్ల నుండి సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల పడుతున్న బాధలను కాలనీ వాసులు సభ దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో దాదాపు 150 ఇళ్లకు పైగా బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల స్లాబ్‌లు పెచ్చులు ఊడిపోయి గోడలు సైతం బీటలువారాయని ఏ సమయంలో మామీద పడతాయోనని భయంగా ఉందని వీటి స్థానంలో మాకు కొత్త ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఈ సమస్య తీవ్రంగా ఉందని, ఆర్ఓ ప్లాంట్‌లేక ఇబ్బందులు పడుతున్నామని తదితర సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని, మమ్ములను పట్టించుకోలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులకు స్పందించిన ఎమ్మెల్యే రాఘుమయి పక్కనే ఉన్న సింగరేణి పీవో వెంకటాచారితో చర్చించగా, కాలనీలో ప్రస్తుతం దెబ్బతిన్న ఇళ్లకే రిపేర్లు చేయిస్తున్నామని, బీట్లు ఇచ్చిన గోడలకు ప్లాస్టింగ్‌లు చేయిస్తున్నామని, డ్రైనేజీ సమస్య కూడా త్వరలో పరిష్కరిస్తామని ఆర్ఓ ప్లాంట్ 15 రోజులలో ఏర్పాటు చేస్తామని, కొత్త ఇళ్లు నిర్మాణ విషయం గురించి గతంలో ఈ ప్రాంతానికి చెందిన నందు నాయక్ అనే వ్యక్తి కోర్టులో వేయడం వల్ల ఇది ఫెండింగ్‌లో ఉందని పీవో వెంకటాచారి ఎమ్మెల్యేకు వివరించారు. ముఖ్యమైన సమస్యలు సింగరేణి సీఎం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాఘుమయి బాధితులకు హామీ ఇచ్చారు. గ్రామ సభలలో అధికారులు

ప్రలజందరి దగ్గర గ్యారెంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులే కాకుండా ఇతర విషయాలకు సంబంధించినవి కూడా వారి వద్ద ఉండి పారదర్శకంగా స్వీకరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పై గ్రామ సభల్లో స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, మున్సిపాలిటీ మేనేజర్ శ్రీనివాసరావు, ఎంపివో టి. కృష్ణ, ఎంపిపి దొడ్డా హైమావతి , జెడ్పిటిసి కె. రామారావు, సొసైటీ అ ధ్యక్షులు తుమ్మూరు శ్రీరాంప్రసాద్, సర్పంచ్ కారం జయేందర్‌రావు, ఎంపిటిసీలు ఎస్. సుశీల, హెచ్. నాగజ్యోతి, ఏపిఎం సుబ్బారావు, ఏపిఎం బాబురావులతో పాటు కౌన్సిలర్ ్ర దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్ పాషా, నడ్డి జమలమ్మ, మందపాటి పద్మజ్యోతి, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుల్ల నర్సింహారావు, గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, బత్తుల భరత్, మొరిశెట్టి సాంబశివరావు, పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయుకులు హాజరైనారు.




## ప్రజపాలనకు దరఖాస్తుల వెల్లువ



<u>కల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త</u>

ప్రజా పాలన గ్రామసభలలో ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు గ్రామ సభలలో అధిక సంఖ్యలో మహిళలు, పురుషులు హాజరవుతున్నారు. ముందు గానే గ్రామాల్లో రెండు రోజులు ముందు టమకా, మైక్ ప్రచారం చేయడంతో చైతన్యవంతులై ఆరు సంక్షేమ పథకాలు పొందేందుకు గుంపులు గుంపులుగా అధిక సంఖ్యలో సభకు హాజరై అన్ని ఆధారాలను దరఖాస్తుతో అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ వేలాదిగా దరఖాస్తులు అందుతున్నాయని ఎవరు ఎలాంటి అపోహలు పడవద్దని, అర్హులందరికి ప్రభుత్వం తరఫున పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

## బీఆర్ అంబేద్కర్ డిగ్రీ పరీక్షలకు 17లోగా ఫీజులు చెల్లించాలి

<u>సత్తుపల్లి,డిసెంబర్ 30, ప్రభాతవార్త:</u>

డా. బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల జనవరి 17వ వ తేదీ లోపు ఫీజులు చెల్లించాలని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమన్వయకర్త పల్లా శ్రీనివాస్ శనివారం పత్రికలకు తెలిపారు. డిగ్రీ రెండవ సంవత్సరం, మూడవ సెమిస్ట పరీక్షలు ఫిబ్రవరి 16 నుండి మరియు 3వ సంవత్సరం ఐదవ సెమిష్టర్ పరీక్షలలో ఫిబ్రవరి 26 నుండి నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ట్యూషన్ ఫీజు ఈనెల 31వ తేదీలోగా చెల్లించాలని కోరారు. పూర్తి వివరాలకు కళాశాలలోకానీ, ఫోన్ ద్వారా 7382929742 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రజాపాలన సద్వినియోగం చేసుకోవాలి - సర్పంచ్ అలైఖ్య అశోక్



<u>తల్లాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ కోరారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో జనవరి 2న జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, వాటికి కావాల్సిన దరఖాస్తు ఫారాలను గ్రామపంచాయితీ వారు అందజేయటం జరుగుతుందని తెలిపారు. శనివారం సిబ్బందితో కలిసి ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను దరఖాస్తు రూపంలో పూర్తి చేసి అధికారులకు అందజేయాలని తెలిపారు.

## గోపాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల వనసమారాధన



<u>తల్లాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త</u>

జ మండల పరిధిలోని గోపాలపేట ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆదివారం వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలతో, పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా వన భోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు,



ఎంఈఓ దామెదర ప్రసాద్, ఉపాధ్యాయులు తాళ్ళూరి శ్రీనివాసరావు, షేక్ నజీమున్నీసా, ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లమోతు గోపాలరావు, ఎంఈఓ దామోదర ప్రసాద్‌లను సన్మానించారు.

## విజయ్‌కుమార్ చిత్రపటానికి ప్రముఖుల నివాళులు



<u>తల్లాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త</u>

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన డిసిసిబి బ్యాంక్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ములకలపాటి విజయ్‌కుమార్ చిత్రపటానికి కేంద్ర సహకార బ్యాంక్ మేనేజర్ రామస్వామి, పిఆర్‌టియూ రాష్ట్ర నాయకులు యనమతి వెంకటేశ్వర్లు, మియాపూర్ ఏసిపి పూనాటి నరసింహారావు, పిఆర్‌టియు జిల్లా నాయకులు పూనాటి వెంకటేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, ఎర్రి నరసింహారావు, ఉపాధ్యాయులు సునీత తదితరులు నివాళులర్పించారు.

## తాటికోల్‌లో ప్రజా పాలనదరఖాస్తుల స్వీకరణ

<u>దేవరకొండ,30డిసెంబర్,ప్రభాతవార్త:</u>

మండలంలోని తాటికోల్ గ్రామంలో ఆరు గ్యారెంటీల పథకాల ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాలనారాయణగౌడ్ శనివారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రజా పాలన కోరుకున్న ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలందరికీ మాట ఇచ్చినట్టుగానే ప్రమాణస్వీకారం చేసినరోజునే అభయ హస్తం ఆరు గ్యారెంటీల ఫైల్‌పై తొలి సంతకం చేశారని ,వాటిని అమల్లోకి తీసుకురావడానికి ఒకే ధరఖాస్తును తీసుకువచ్చిందన్నారు.

## ప్రజాపాలనలో 1150 దరఖాస్తులు

నడిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని నారాయణపురం, కరివిరాల, సిరిపురం, కాగిత రామచంద్రాపురం గ్రామాల శనివారం ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. 1150 ధఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఐదు పథకాలకు సబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగానే ధరఖాస్తు ఫారాలను అందజేసి ఏ విధంగా పూరించాలో తెలియజేశారు. గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడివో సయ్యద్ ఇమామ్, తహసీల్దార్ హేమామాలిని, సర్పంచ్‌లు గుర్రం అనీలిమా గాంధీ, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిక

నడిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని వల్లాపురం గ్రామంలో వట్టికూటి పాపయ్య నాగమణి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి పలువురు కార్యకర్తలు శనివారం బిజెపిలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు దున్నా సతీష్ పార్టీ నాయకులు వంగవేటి శ్రీనివారావు వారిక కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లతీఫ్, పరబ్రహ్మాచారి, శోభారాణి, గురవయ్య, ఉపేంద్రచారి, వీరయ్య, వీరబాబు, ఏడుకొండలు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికసిత సంకల్ప్ యాత్ర



నడిగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట, కాగితరామచంద్రాపురం గ్రామాల్లో శనివారం వికసిత సంకల్ప యాత్ర నిర్వహించారు. ఎస్‌బిఐ మేనేజర్లు సుబ్రహ్మణ్యం, యాదగిరి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. శిక్షణతో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. విశ్వకర్మ యోజన పథకంను ఉపయోగించుకోవాలన్నారు. తక్కువ వడ్డీతో రుణాలను బ్యాంకుల ద్వారా ఈ పథకం కింద అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు ఉపేందర్, ప్రసాద్, లతీఫ్, శ్రీనివాసరెడ్డి, పరబ్రహ్మచారి, శోభారాణి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ రవి ఆర్థిక సహాయం

అనంతగిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని పాలవరం గ్రామానికి చెందిన జీలకర్ర వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసు కున్న ఎన్ఆర్ఐ బెల్లంకొండ రవి మృతుడు వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారని, వెంకటేష్ మృతి బాధాకరమన్నారు.

## పైనంపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షుడుగా శ్రీను



నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉపాధ్యక్షుడుగా కలకుంట్ల శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సొసైటి ఉపాధ్యడుగా ఉన్న ఎడ్లపల్లి విజయభాస్కర్ గత కొంతకాలం క్రితం తన పదవికి రాజీనామా చేసారు. దీంతో సొసైటి ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు శనివారం పైనంపల్లి పిఏసిఎస్ కార్యాలయం నందు సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నికల అధికారి ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించారు. ఈ ఉపాధ్యక్ష పదవికి కలకుంట్ల శ్రీను ఒక్కరే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. సొసైటీ ఉపాధ్యక్షుడుగా కలకుంట్ల శ్రీను ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శృతి ప్రకటించి నియామకపత్రాన్ని అందచేసారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సొసైటి డైరక్టర్లు చిట్ల భాస్కరరెడ్డి, చల్లగుండ్ల వెంకటరామయ్య, ఎడ్లపల్లి విజయభాస్కర్, వేనేపల్లి నాగేశ్వరరావు, చల్లగుండ్ల వెంకటమ్మ, గుండు శ్రీను, మారగాని చిన్నవీరయ్య, ఎడవల్లి తిరపయ్య, కుక్కల నాగమణి, బాలాజీ, సొసైటి సిఇవో మారగాని జగదీష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రాం



నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థిని మామిళ్ళ యామిని శనివారం ఆరెగూడెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థిని మామిళ్ళ యామిని తన ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా ఈ ప్రోగ్రామ్ నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆరోగ్యపరమైన అంశాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యార్థిని మామిళ్ళ యామిని మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, వెంకటనారాయణ, జనార్ధన్, శ్రీచైతన్య కాలేజీ యాజమాన్యాల డైరక్టర్ హనుమంతరావు, ప్రిన్స్‌పాల్ లక్ష్మయ్య, ఫ్యాకల్టీ నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి



అనంతగిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఖానాపురం, మొగలాయికోట గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని శనివారం జడ్పీటీసీ కొంతం ఉమా శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబానికి ప్రజాపాలన ధరఖాస్తులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపివో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, బాబునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.




## గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలు కోసం జరుపుతున్న ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్ బివి రమణ వెల్లడించారు. శనివారం పైనంపల్లి, రాజేశ్వరపురం, శంకరగిరితండా గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి. ఈ సభలలో మండల స్పెషలాఫీసర్ బివి రమణ మాట్లాడుతూ ప్రజల నుంచి ఆరు గ్యారెంటీల ధరఖాస్తులను స్వీకరించేందుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ జి.అనురాధబాయి, ఎంపివో శివ, పైనంపల్లి, రాజేశ్వరపురం, శంకరగిరితండా గ్రామాల సర్పంచ్‌లు కే.విజయలక్ష్మి, దండా పుల్లయ్య, జర్పుల దుర్గాబాయి, గ్రామ పంచాయతీల కార్యదర్శులు శ్రీనివాస్, చిరంజీవి, ప్రసాదు, అంగన్‌వాడి కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు బుర్రి వెంకన్న డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి లోని నాక్ సెంటర్ నందు మండల టిఎస్‌యుటిఎఫ్‌శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బుర్రి వెంకన్న మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఉపాధ్యాయుల పై పనిభారంను తగ్గించాలని ఆయన చెప్పారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల డిఏలను, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. అనంతరం, మండల టిఎస్‌యుటిఎఫ్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ఎస్.కె.నావాబ్‌సాహెబ్, ఏ.గోవిందరావు, ఉపాధ్యక్షులుగా పి.మంగేశ్వరి, ఏ.విజయకుమార్, కోశాధికారిగా టి.గురవయ్య, కార్యదర్శులుగా బి.మంగపతిరావు, ఎన్.కవితకుమారి, కే.పద్మ, పి.రామారావు, ఎస్.నాగార్జున, టి.కోటేశ్వరరావు, మండల ఆడిటర్‌గా బి.శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యుడుగా ఆర్.అరవిందకుమార్, మండల ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా టి.గురవయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా బాధ్యులు సురేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

అనంతగిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు కొండపల్లి వాసు, దేగ కొండయ్యలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో నారపరాజు వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉత్పత్తిలో సాంకేతికతను వాడాలి

**-భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నిబద్ధతతో అడుగులు వేయాలి**

**-భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) విద్యుత్ శాఖ అధికారుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :**

కాలానుగుణంగా వచ్చిన మార్పులతో విద్యుత్ ఉత్పత్తిలో సాంకేతికతను వాడాలని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతతో ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర డిప్యూటి సీఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆయన శనివారం హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకున్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా వెళ్లి మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామం వద్ద 1080 మెగావాట్ల సామర్థ్యం గల భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పరిశీలించారు. అనంతరం బీటీపీఎస్ స్విచ్‌యార్డు నందు విద్యుత్ శాఖ అధికారులు, ఛీఫ్ ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ క్రిటికల్ వినియోగం వల్ల పర్యావరణంపై ప్రభావం పడుతుందని ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా కాపాడాల్సిన సామాజిక బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఇబ్బందులు లేకుండా వ్యవస్థ, సంస్థలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.10,515.84 కోట్లు కాగా 8295.53 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 4,952 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు 13,209 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం కాగా 13,995 మెట్రిక్ టన్నులు ఖర్చు అవుతుందన్నారు. మణుగూరు ఏరియా నుండి బొగ్గు విద్యుత్ ప్లాంట్‌కు తీసుకుంటున్నట్లు, ఇప్పటికే రైల్వే లైన్ నిర్మాణ పనులు 40 శాతం పూర్తికాగా 30శాతం పనులు లీగల్ కేసులు, భూసేకరణ ప్రక్రియలో ఉందన్నారు. ప్లాంట్‌లో 330 మంది ఇంజనీర్లు, 55 మంది అకౌంటెంట్లు, 16 మంది కెమికల్ సిబ్బంది, 21 మంది హెచ్‌ఆర్ సిబ్బంది, 573 మంది ఓఅండ్ఎం సిబ్బంది, ఫైర్ అండ్ సెక్యూరిటీ



సిబ్బంది 21 మంది మొత్తం 1016 మంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అండ్ జెన్కో సీఅండ్ఎండీ సయ్యద్ ఆలీ మూర్తాజా రిజ్వీ, టీఎస్ఎన్‌పీడీసీఎల్ సీఅండ్ఎండీ కె.వరుణ్‌రెడ్డి, సీఎంఓఎస్డీ కృష్ణభాస్కర్, పినపాక, వైరా శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, రాములు నాయక్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జెన్కో డైరెక్టర్లు లక్ష్మయ్య, సచ్చిదానందం, సీఈలు హనుమాన్, బాలరాజు, బిచ్చన్న, రత్నాకర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

**-రిటైర్డ్ ఉద్యోగుల సదస్సులో మంత్రి తుమ్మల**

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి వాటిని పరిష్కరిస్తుందని వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన విశ్రాంత ఉద్యోగుల పట్ల వ్యవహరించిన విధంగా తమ ప్రభుత్వం ఉండదని, ప్రభుత్వం ఏర్పాటులో మీ కృషి మరువలేనిదని అన్నారు. విశ్రాంత ఉద్యోగుల ఆకాంక్షల మేరకే పని చేస్తుందని, ఉద్యోగులు కోరుకున్న విధంగా ప్రభుత్వం మార్పు జరిగిందని, విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య కార్డుల సమస్య, పెండింగ్ డిఏల విడుదల నూతన పిఆర్సి తదితర సమస్యలను రాష్ట్ర నాయకులతో చర్చించి వాటిని తప్పక పరిష్కరిస్తుందని, గత ప్రభుత్వ లాగా ఉద్యోగ వ్యతిరేక విధానాలను అమలు చేయదని అన్నారు. జిల్ల ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బయ్య విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న నగదు రహిత వైద్యం నూతన పే రివిజన్ అమలు, మొదటి తేదీనే ప్రతి నెల పెన్షన్, స్పెషల్ టీచర్ల సర్వీసును, పెన్షన్‌కు వర్తింప చేసే విధంగా, వైద్య ఖర్చుల బిల్లులు కొన్ని నెలలుగా ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపు 2021 మార్చిలోగా రిటైర్ అయిన ఉద్యోగుల ఆర్థిక రాయితీలను వెంటనే చెల్లించాలని, తదితర డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు జి.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగుల అతి ప్రధాన సమస్య నగదు రహిత వైద్యం, ఇది అత్యంత ప్రధాన సమస్య అని, గ్రాట్యుటీ రికవరీ 15 సంవత్సరము నుండి 12 సంవత్సరమునకు తగ్గించాలని, నగదు రహిత వైద్య అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో అతిపెద్ద సంఘం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అయినది. ఈ సదస్సుకు ముందుగా గుడిపూటి శ్రీనివాసరావవు మనవరాలు గుడిపూడి పాల్య ప్రదర్శించిన కూచిపూడి నాట్యం సబికులందరినీ ఆకటుకున్నది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సదస్సులో రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎర్నేని రామారావు, మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి వి.సత్యనారాయణ, సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు చంద్రమోహన్, టీజీవో రాష్ట్ర నాయకులు ఏలూరు శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు డీకే శర్మ, తాళ్లూరు వేణు, చెంచు రెడ్డి, జనార్ధన్, వీరయ్య, సాంబశివరావు, దుర్గాదేవి, పూర్ణచందర్‌రావు, కాజా మెయినుద్దీన్, కూతురు కృష్ణమూర్తి, సి.బాబురావు, ఎం.సత్య నారాయణ, జగన్మోహన్‌రావు, రాధాకృష్ణ, వెంకట్ నారాయణ, జిల్లాలోని 14 మండల శాఖల బాధ్యులు, 800పైగా విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 92,979 కేసులు పరిష్కారం

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 92,979 కేసులు పరిష్కారం అయ్యాయని, జిలాలన వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడిందని జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి అన్నారు. పెండింగ్ కేసులు 11,611లకు రూ.1,00,26,563, పెండింగ్ కేసుల అవార్డు అమౌంట్, మోటార్ ప్రమాద నష్టపరిహారం రూ.2,04,73,651, ఈ చలాన్లు, బీఎస్ఎన్ఎల్ కేసులు 81,356కు రూ.1,04,47,088లు అవార్డు అయ్యాయి.



## భద్రాచలం జ్యుడిషల్ కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్

**భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:**

భద్రాచలం జ్యుడిషల్ కోర్టు నందు శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ కేసులు 50, జరిమానా కేసులు 100, సమ్మరీ ట్రయల్ కేసులు 1585, మైంటెనెన్సు కేసు 1, బిఎస్ఎన్ఎల్ కేసు 54, నగదు సుమారు రూ.3లక్షలు వసూలు అయినట్లు, మొత్తం అన్ని రకాల కేసులు కలిపి 1790 సెటిల్ ఐనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.నవీన్ కుమార్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ సాంబ దుర్గా భాయ్, లోక్ అదాలత్ మెంబర్ ఎం.వి.రమణ, లాయర్లు, భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి, చర్ల సిఐ రాజగోపాల్ వర్మ, ఎస్‌బీఐ అండ్ నేషనల్ బ్యాంక్ ఆఫ్ఇండియా ఆఫీసియల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా నాగేశ్వరావు**

**భద్రాచలం ప్రభాతవార్త:**

2024 వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా తోకల నాగేశ్వరరావు, అద్దంకి శ్రీనివాస మూర్తి, బొడ్డు శివ తేజని ఎన్నిక చేసినట్లు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కంభంపాటి సురేష్ కుమార్, జోన్ చైర్మన్ రేపాక శ్రీనివాస్, క్లబ్ మాజీ అధ్యక్షులు బండారు కృష్ణయ్య, బచ్చు సాగర్, నాళ్ళ సాయిచంద్, శ్రీరామ్ సునీల్, టి.లీలా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయమే లోక్ అదాలత్ : జిల్లా జడ్జి



**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే మార్గదర్శకమని, సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటువంటి రాజీమార్గంలో నడిచిన వారే సమాజానికి మార్గదర్శకులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్‌వసంత్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నం కావడంతో కుటుంబంలో కలతలు పెరిగాయని అన్నారు. చిన్న చిన్న గొడవలు, క్షణికావేశంలో చేసిన నేరాలతో కోర్టు చుట్టూ తిరుగుతూ విలువైన కాలం డబ్బు వృదా అవుతుందని, కక్షిదారులు ఒక్క అడుగు రాజీ మార్గం దిరుశగా ప్రయత్నం చేస్తే ప్రతివాదులు రెండు అడుగులు వేసే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, పీపీ రాధాకృష్ణమూర్తి, బార్ ఉపాధ్యక్షుడు డి.రమేష్, జనరల్ సెక్రటరీ రామారావు, జాయింట్ సెక్రటరీ కాసాని రమేష్, ఏజీపీ బాబురావు పాల్గొన్నారు.

